జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాపాలన
NEWS IS RIGHT
Published from Hyderabad, Vishakhapatnam, Vijayawada*
https://prajapalana.com/epaper.php




సంపుటి 15 సంచిక 90 విశాఖపట్నం బుధవారం 07 డిసెంబరు 2022 8 పేజీలు వెల : 5.00

# గెలుపు మాదే.. ఏపీని పునర్నిర్మిస్తా..

## ఢిల్లీ మీడియాతో చంద్రబాబు ఇష్టాగోష్టి



న్యూఢిల్లీ, : ఆంధ్రప్రదేశ్‌లో అడుగడుగునా అశాంతి నెలకొందని, ప్రజలు అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో తీవ్రంగా విసిగిపోయారని తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు అన్నారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఆయన మంగళవారం మధ్యాహ్నం ఎంపీ గల్లా జయదేవ్ నివాసంలో అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళు లర్పించారు. అనంతరం అక్కడే నేషనల్ కాన్ఫరెన్స్ అధినేత ఫరూక్ అబ్దుల్లాతో భేటీ అయ్యారు. జాతీయ రాజకీయాలపై చర్చ జరిపారు. సమావేశం తర్వాత ఢిల్లీ తెలుగు మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిలో పాల్గొన్నారు. రాష్ట్ర, జాతీయ, అంతర్జాతీయ అంశాలపై తన అభిప్రాయాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తామే గెలుపొందుతామని ధీమా వ్యక్తం చేశారు. తాజాగా తాను నిర్వహించిన సభలు, సమావేశాలకు పెద్ద సంఖ్యలో జనం తరలివస్తున్నారని ఉదహరించారు టీడీపీ అధినేత చంద్రబాబు. ప్రభుత్వంపై వ్యతిరేకతకు అదే నిదర్శనమని వ్యాఖ్యానించారు. రాష్ట్రాన్ని పునర్నించడమే తన లక్ష్యమని తెలిపారు. హైదరాబాద్ నగరంలో తాను రూపొందించిన బ్లూ-ప్రింట్, ప్రణాళిక తదుపరి వచ్చిన పాలకులు చెదరగొట్టకపోవడం వల్ల అభివృద్ధిలో దూసుకెళ్తోందని చంద్రబాబు వ్యాఖ్యానించారు. దేశంలోనే తలసరి ఆదాయం ఎక్కువగా ఉన్న రాష్ట్రాల్లో తెలంగాణ ఒకటని ఆయన సూత్రీకరించారు. దీనంతటికీ తాను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో వేసిన పునాదులే కారణమని చెప్పుకొచ్చారు. తదుపరి వచ్చిన పాలకులు ఎవరూ కూడా ఆ ఎకో సిస్టమ్‌ను కొనసాగించడమో, కొంతమేర ప్రోత్సహించడమో లేదంటే చెదరగొట్టకుండా ఉండడమో చేశారని తెలిపారు. ఈ మధ్య కాలంలో హైదరాబాద్ నగరంలో నిర్మించిన ఫ్లై-ఓవర్లు, మెట్రో రైలు కారణంగా నగరంలో ట్రాఫిక్ పరిస్థితి మెరుగుపడిందని ప్రశంసించారు. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం వాతావరణాన్ని చెదరగొట్టేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించిందని చంద్రబాబు అన్నారు. ఫలితంగా కొత్తగా పెట్టుబడులు, పరిశ్రమలు రాకపోగా.. ఉన్నవే తరలిపోతున్నాయని చెప్పారు. అమర్ రాజా బ్యాటరీస్ సంస్థ తెలంగాణలో పెట్టుబడుల అంశాన్ని ఆయన ఈ సందర్భంగా ఉదాహరించారు. పోలవరం ప్రాజెక్టు పనులు ఎక్కడివక్కడే ఉన్నాయని అన్నారు. నిజానికి ప్రాజెక్టులో భాగంగా భారీ డ్యామ్ నిర్మించాల్సిందిపోయి బ్యారేజ్ మాదిరిగా పరిస్థితి మారిందని వ్యాఖ్యానించారు.

## సీఎం జగన్ కడప జిల్లా పర్యటన రద్దు



అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి కడప జిల్లా పర్యటన రద్దయ్యింది. కడప ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా, ఎయిర్ ట్రాఫిక్ క్లియరెన్స్ కావడం లేదు. కడప ఎయిర్‌పోర్ట్ పరిసర ప్రాంతాల్లో దట్టమైన పొగమంచు కారణంగా ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పర్యటన రద్దు చేసుకున్నారు. వచ్చే వారం ఈ పర్యటనను అధికారులు షెడ్యూల్ చేసే ఛాన్స్ ఉంది. దీనిపై అతి త్వరలోనే క్లారిటీ రానుంది.

## గుజరాత్‌లో ఎగ్జిట్ పోల్స్ లెక్క తప్పుతుంది..

## 100 స్థానాల్లో ఆప్‌దే విజయం: కేజ్రీవాల్



న్యూఢిల్లీ: గుజరాత్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాల్లో ఆమ్ ఆద్మీ పార్టీ ఎనిమిది స్థానాలకు పరిమితం అవుతుందని ఎగ్జిట్ పోల్స్ స్పష్టంచేశాయి. దీనిపై ఢిల్లీ ముఖ్యమంత్రి, ఆప్ చీఫ్ అరవింద్ కేజ్రీవాల్ స్పందించారు. గుజరాత్ ఎన్నికల విషయంలో ఎగ్జిట్ పోల్స్ లెక్క తప్పుతుందని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు. అక్కడ తాము దాదాపు 100 స్థానాలు గెలుస్తామని ఆయన ధీమా వ్యక్తం చేశారు. మొత్తం 182 నియోజకవర్గాలున్న గుజరాత్ అసెంబ్లీలో మెజారిటీ స్థానాలను బీజేపీ గెలుచుకుని మళ్లీ అధికారంలోకి వస్తుందని, కాంగ్రెస్, దాని మిత్రపక్షాలు 38 స్థానాలు గెలిచే అవకాశం ఉన్నదని, ఆప్ మాత్రం సింగిల్ డిజిట్‌కే పరిమితం అవుతుందని, ఆ పార్టీ కేవలం 8 స్థానాల్లో మాత్రమే గెలిచే చాన్స్ ఉందని ఎగ్జిట్ పోల్స్ సర్వేలు వెల్లడించాయి.

## ఎమ్మెల్యేల రాజీనామాలపై రాజస్థాన్ స్పీకర్‌కు హైకోర్టు నోటీసు



రాజస్థాన్: అధికార కాంగ్రెస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేల రాజీనామాల విషయంలో రాజస్థాన్ హైకోర్టు అసెంబ్లీ స్పీకర్‌కు నోటీసు జారీ చేసింది. అసెంబ్లీలో ప్రతిపక్ష ఉపనేత రాజేంద్ర రాథోడ్ దాఖలు చేసిన పిటిషన్‌పై జస్టిస్ ఎంఎం శ్రీవాస్తవ, జస్టిస్ వినోద్‌కుమార్ బహర్వానీలు విచారించారు. ఈ పిటిషన్‌ను రాజేంద్ర రాథోడ్ గత వారం హైకోర్టులో దాఖలు చేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లోట్‌కు విధేయులైన మంత్రులతోపాటు ఎమ్మెల్యేలు దాదాపు 90 మంది సెప్టెంబర్ 25న తమ రాజీనామాలను అసెంబ్లీ స్పీకర్ సీపీ జోషికి సమర్పించారు. కాంగ్రెస్ అధ్యక్ష పదవి రేసులో ఉండాలని గెహ్లోట్ నిర్ణయించిన సమయంలో గెహ్లోట్ వారసుడిని నిర్ణయించేందుకు కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్‌పీ) సమావేశాన్ని కాంగ్రెస్ అధిష్ఠానం నిర్వహించింది. అయితే, గెహ్లోట్ విధేయులు సీఎల్‌పీ సమావేశాన్ని వ్యతిరేకిస్తూ తమ ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేశారు. గెహ్లోట్ విధేయులు చేసిన రాజీనామాలను ఆమోదించాలని ప్రతిపక్ష నేత గులాబ్ చంద్ కటారియా నేతృత్వంలోని బీజేపీ ప్రతినిధి బృందం అక్టోబర్ 18 న అసెంబ్లీ స్పీకర్ సీపీ జోషిని కలిసి విజ్ఞప్తి చేసింది. ఇదే విషయాన్ని కోర్టులో తేల్చుకునేందుకు ప్రతిపక్ష ఉపనేత రాజేంద్ర రాథోడ్ పిటిషన్ దాఖలు చేశారు. గత 90 రోజులుగా ఎమ్మెల్యేల రాజీనామాలపై స్పీకర్ ఎలాంటి నిర్ణయం తీసుకోనందున కోర్టు జోక్యం చేసుకోవడం అత్యవసరమని తన పిటిషన్‌లో పేర్కొన్నారు.

## నిరుద్యోగం, అధిక ధరలపై చర్చించాలి..

**అఖిలపక్ష భేటీలో ప్రతిపక్షాల డిమాండ్**



న్యూఢిల్లీ: పార్లమెంట్ శీతాకాల సమావేశాల్లో నిరుద్యోగ సమస్య, అధిక ధరలపై ప్రధానంగా చర్చ జరగాలని అఖిలపక్ష సమావేశంలో ప్రతిపక్షాలు డిమాండ్ చేశాయి. భారత రక్షణ మంత్రి, లోక్‌సభ ఉపనాయకుడు రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలో పార్లమెంట్ ఆవరణలో అఖిపక్ష సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి, పార్లమెంటరీ వ్యవహారాల శాఖ సహాయ మంత్రులు మురళీధరన్, అర్జున్ మేఘ్వాల్, లీడర్ ఆఫ్ ది హౌస్ పీయూష్ గోయల్ హాజరయ్యారు. ఇక ప్రతిపక్షాల నుంచి అధిర్ రంజన్ చౌధరి (కాంగ్రెస్), సుదీప్ బందోపాధ్యాయ్, డెరెక్ ఓ బ్రియాన్ (టీఎంసీ), తిరుచ్చి శివ, టీఆర్ బాలు (డీఎంకే), పశుపతి పరాస్ (ఎల్జేపీ), వందనా చవాన్ (ఎన్‌సీపీ), ఫరూఖ్ అబ్దుల్లా (నేషనల్ కాన్ఫరెన్స్), బినోయ్ విశ్వం (సీపీఐ) తదితరులు సమావేశానికి వచ్చారు. కాంగ్రెస్, టీఎంసీలు నిరుద్యోగం అంశాన్ని ప్రధానంగా లేవనెత్తాయి. అదేవిధంగా కేంద్ర దర్యాప్తు సంస్థల దుర్వినియోగంపై కూడా చర్చకు కాంగ్రెస్ పట్టుబట్టింది. మహిళా రిజర్వేషన్ బిల్లుపై చర్చించాలని బిజూ జనతాదళ్ కోరింది.







## సీఎం షిండే ఏ నిర్ణయమైనా అన్ని పార్టీలను సంప్రదించే తీసుకోవాలి: శరద్‌పవార్



ముంబై: మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాల మధ్య రాజుకున్న సరిహద్దు వివాదంపై సీనియర్ రాజకీయ నాయకుడు, నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శరద్ పవార్ స్పందించారు. ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ షిండే ఏ నిర్ణయం తీసుకున్నా దానికి ముందే రాష్ట్రంలోని అన్ని పార్టీలను సంప్రదించాలని పవార్ సూచించారు. రేపు పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయని, మహారాష్ట్రకు చెందిన ఎంపీలంతా పార్టీలకు అతీతంగా ఒక్కటై, సరిహద్దు వివాదంపై ఒకే స్టాండ్ వినిపించాలని శరద్ పవార్ కోరారు. సమస్యపై కర్ణాటక సీఎంతో సీఎం షిండే చర్చించినప్పటికీ ఆయన (కర్ణాటక సీఎం బసవరాజ్ బొమ్మై) నుంచి ఎలాంటి సానుకూలత కనిపించలేదన్నారు. సమస్యను తప్పుదోవ పట్టించవద్దని, ఎవరూ తమ (మహారాష్ట్ర ప్రజలు) సహనాన్ని పరీక్షించకూడదని శరద్ పవార్ బాధ్యులను సున్నితంగా హెచ్చరించారు.



## ఎమ్మెల్యే బలరామ్,వైసీపీఇన్చార్జి వెంకటేష్‌ల కృషి ప్రశంసనీయం



చీరాల, డిసెంబర్ 06, ప్రజా పాలన : ప్రపంచం గర్వించద గిన ప్రముఖులలో ముఖ్యుడు మన అంబేద్కర్ అని, పేరాల ఆంధ్ర రత్న మున్సిపల్ హైస్కూల్ హెచ్.ఎం. సాల్మన్ రాజు అన్నారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా, పేరాల ఆంధ్రరత్న మున్సిపల్ హైస్కూల్ లో, మంగళవారం ఉదయం ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పిం చారు.ఈ సందర్భంగా ప్రధానో పాధ్యాయులు సాల్మన్ మాట్లా డుతూ, భారతదేశంలో ఉన్న అన్ని రకాల వ్యవస్థలకు రూపకల్పన చేసి, మన దేశాన్ని ప్రపంచానికి తెలిసేలా చేసిన మహోన్నత వ్యక్తి మన అంబే ద్కర్ అని అన్నారు. రాజ్యాంగ శిల్పి,ప్రముఖ భారతీయ న్యాయవాది, ఆర్థిక శాస్త్రవేత్త, రాజకీయ నేత, సంఘ సంస్కర్త గా వారిని గుర్తుంచుకొని ఉండా లన్నారు. అంటరానితనం,కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారన్నారు.స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రి గా ఎనలేని సేవలు అందించార న్నారు.ఎవరి కుల వృత్తిని వారు అనుసరించడం వల్ల, ఎటువంటి పోటీ లేని ఆర్థిక వ్యవస్థ, భారత సమాజంలో ఉన్నదని ఆయన సమర్థించా డు. అంటరానివారుగా భావిస్తున్న కులాల వారు తమ ఆత్మగౌరవాన్ని త్యాగం చేస్తూ, సమాజం బాగు కోసం తాము చేసే వృత్తులను చేస్తున్నారని, అటువంటి వారిని ఇతర కులాల వారందరూ గౌరవించాలని అన్నారన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు గాంధీ, రాజేంద్రప్రసాద్, చంద్ర శేఖర్, పవని భాను చంద్ర మూర్తి, రమణ రావు తది తరులు పాల్గొన్నారు.

## ఘనంగా సూపర్ స్టార్ కృష్ణ సంస్మరణ సభ



చీరాల, డిసెంబర్ 06, ప్రజా పాలన : అంబేద్కర్ భవనంలో సూపర్ స్టార్ ఘట్టమనేని శివరామ కృష్ణ(కృష్ణ) సంస్మరణసభ మరియు అన్న సంతర్పణ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన, వైఎస్సార్ సిపి చీరాల నియోజకవర్గ ఇన్ ఛార్జ్ కరణం వెంకటేష్, స్వర్గీయ సూపర్ స్టార్ కృష్ణ చిత్రపటానికి పూలమాలవేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ, సినీ రంగంలో సూపర్ స్టార్ కృష్ణ అగ్ర హీరో అని, 350 పైగా సినిమాలు నటించారని, ఆయన లేకపో వడం చాలా బాధాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జంజనం శ్రీనివాసరావు, వైస్ చైర్మన్ బొనిగల జైసన్ బాబు, చీరాల టౌన్ వైడ్ ప్రెసిడెంట్ షేక్ అబ్దుల్ సలాం, బొనిగల యెహోాన్, మర్లపాటి రమేష్ బాబు, కె.శ్రీధర్, చుక్కా కృష్ణ మరియు చీరాల పట్టణ సూపర్ స్టార్ కృష్ణ మరియు మహేష్ బాబు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ జయభేరి



శాస్రీయ సంగీత కళాకారిణి శ్రీమతి తోట కాత్యాయిని మెమోరియల్ మార్షల్ ఆర్ట్స్ సెంటర్ వేటపాలెం, పర్చూరు, చీరాల డోజో ల విద్యార్థిని విద్యార్థుల మరో అంతర్జాతీయ జయభేరి. తేది : 04-12-2022 న గుంటూరులో జరిగిన షిటోర్యు కాయ్ కరాటే వారి "అంతర్జాతీయ కరాటే" పోటీలలో వేటపాలెం, పర్చూరు, చీరాల విద్యార్థిని విద్యార్థులు కర్ణ. సాయి చరిత, బి. ఆనంద వర్షిణి గోల్డ్ మెడల్స్, సప్రం. షణ్ముఖ ప్రియ, ఆట్ల. శివ కిషోర్ రెడ్డి సిల్వర్ మెడల్స్, జి. ధీరజ్, ఏ. పవన్ కళ్యాణ్, బి. దేవాన్ష్ లు కటా విభాగం లో బ్రాంజ్ మెడల్స్, స్పారింగ్ (ఫైట్ ) విభాగం లో ఈర్ల. సాయి త్రినాధ్ యాదవ్ బ్రాంజ్ బ్రాంజ్ మెడల్స్ గెలుపొందారు. సీనియర్ మోస్ట్ మాస్టర్,వివిధ యుద్ధకళల నిపుణులు ఇండియన్ యమగుచి, ఇండియన్ కంటినెంటల్ ప్రెసిడెంట్, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు కల రెన్షి టి. వి. రమణ, బ్లాక్ బెల్ట్ 7వ డాన్ గారిని సన్మాన సత్కారం తో గౌరవించినారు. ఆయన విద్యార్థులను, మాస్టర్స్ ను ఉ ద్దేశించి మాట్లాడుతూ శ్రద్ధ, నేర్చుకోవాలనే తపన ప్రతి ఒక్కరికి అవసరం అని, నాకు వచ్చేసింది అనుకుంటే ఏమి రాలేదని అర్థం అని, ఇంకా తెలుసుకోవాలి అనే ఆలోచనను నిరంతరం స్మరించు కోవాలని, మనం ఏమి ఈ భూమి మీద తయారు చెయ్యలేదని. ఇక్కడ ఉన్న వాటిని ఉ పయోగించు కుంటూ గొప్పవారం అనుకుంటున్నామని, మన పూర్వికులు ఇచ్చిన వే మనం అనుభవిస్తూ కూడ తెలుసుకో లేక పోతున్నామని. తెలుసుకోవటానికి ప్రయత్నించటమే అభివృద్ధి అని విశదీకరించిన్నారు. నిరంతర విజేతలు గా తమ ప్రతిభను చాటుతున్న విద్యార్థిని, విద్యార్థులను పలువురు పెద్దలు ప్రసంశించారు.

## బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా పేదలకు సహాయం చేయడం మంచిపని: తుమ్మా.ప్రతాప్ రెడ్డి



పలనాడు జిల్లా, అచ్చంపేట ప్రజాపాలన ప్రతినిధి: -:06-12-2022 సీతా కాలంలో వృద్ధులు, వికలాంగులు,వితంతువులను ఆదుకోవడం మనందరి బాధ్యతని అచ్చం పేట %గ్రుజ% తుమ్మ ప్రతాప్ రెడ్డి అన్నారు. మంగళవారం డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో డిబిఆర్సీ మండల కన్వీనర్ సందేపోగు అశోక్ అధ్యక్షతన అచ్చంపేట వీరభద్ర కాలనీ చామర్రు గ్రామాల్లో పెద్దలు, వికలాంగులు,వితంతువులకు దుప్పట్లు పంపిణీ చేయడం జరిగింది. తుమ్మ ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ. పేదలు, బలహీన వర్గాలకు, నిరాశ్రయులైన వారికి సామాజిక సేవా కార్యక్రమాలు చేయటం చాలా ఉపయోగకరమైన పరిణామమని, డిబిఆర్సీ సామాజిక మార్పుకోసం చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమని అభివర్ణించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దళిత బహుజన రిసోర్స్ సెంటర్ జిల్లా కోఆర్డినేటర్ మల్లెల చిన్నప్ప మాట్లాడుతూ దళిత బహుజన కులాలను పేదవారిని గుర్తించి వారికి దుప్పట్లు పంపిణీ చేయడం మంచి పరిణామమని అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తితో పేద ప్రజలకు అందుబాటులో ఉంటూ వారికి భారత రాజ్యాంగం కల్పించిన ఫలాలను అందే విదంగా డిబిఆర్సీ పని చేస్తోందని, ప్రతి ఒక్కరూ ఉపగించుకోవాలని ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో దుగ్గి పేతురు పాస్టర్ చిలక రవి కంభంపాటి కిరణ్ సందేపోగు ఏసు, మంచాల బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు అన్యాయం చేస్తున్నవైసీపీ ప్రభుత్వం



నరసాపురం, డిసెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) : తెదేపా అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు వైసీపీ ప్రభుత్వం బీసీలకు చేస్తున్నఅన్యాయాన్ని నిరసిస్తూ బీసీలకు న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, నియోజకవర్గ తెదేపా సీనియర్ నాయకుడు కొవ్వలి రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో పార్టీ నేతలు మంగళవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయంలో బీసీల సమస్యలపై సబ్ కలెక్టర్ ఎం. సూర్యతేజకు వినతిపత్రం అందజేశారు. ఈ ప్రభుత్వంలో బీసీలకు జరుగుతున్న అన్యాయాలను సబ్ కలెక్టరుకు వివరించారు. ఈ సందర్భంగా పలువురు బీసీ నేతలు మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం బీసీలకు కార్పొరేషన్ పదవులు ఇచ్చి కనీసం కూర్చోవడానికి కుర్చీలు కూడా లేకుండా చేశారని బీసీ కార్పొరేషన్ నిధులను పక్కదారి పట్టించిన ఈ ప్రభుత్వానికి బీసీలు బుద్ధి చెప్పేరోజు దగ్గర్లోనే ఉ ందని అన్నారు. బీసీలందరూ ఆలోచించి రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి మద్దతుగా ఉండాలని బీసీలకు న్యాయం జరగాలంటే చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు జక్కం శ్రీమన్నారాయణ, కొల్లు పెద్దిరాజు, సీనియర్ నేతలు పొన్నాల నాగబాబు, గుబ్బల నాగరాజు, జోగి పండు, తిరుమాని శశిదేవి, ఎండి మౌలాలి ఖాన్, హుస్సేన్, గుడాల సునీత, నడిపూడి కృష్ణ, కాగిత వెంకటేశ్వరరావు, కోరాడ పాపారావు, మల్లాడి మూర్తి, పెంద్ర శ్రీనివాస్, కడిమి ప్రవీణ్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి జేపసీ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి



అమలాపురం డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి :అంబేద్కర్ కానసీమ జిల్లా అమలాపురం పట్టణ మధ్యలో ఉన్న గడియార స్తంభం సెంటర్ వద్ద డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా సాధన సమితి జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారంభారత రత్న, ప్రపంచ మేదోశిఖరం డా,, అంబేద్కర్ గారి 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాలమహానడు జాతీయ అధ్యక్షుడు డా,,ఎంఎ కె భీమారావ్, జిల్లా సాదనసమితి అధ్యక్షుడు డీబీ లోక్, జంగాబాబూరావు, సిద్ధు, రమేష్, చిట్టిబాబు, రవి, తదితరులు పాల్గొన్నారు.

## డా. బీఆర్ అంబేద్కర్ కి నివాళి అర్పించిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి



పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 6 (ప్రజా పాలన ప్రతినిధి)లిరాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కరించుకొని నరసరావుపేట పట్టణంలోని గడియార స్తంభం వద్ద గల డా. బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి గౌరవ శాసనసభ్యులు డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి పూలమాల వేసి ఘన నివాళు లు అర్పించారు.బడుగు బలహీనర్గాల అభ్యున్నతి కోసం.. రాజకీయంగా, ఆర్థికంగా, సామాజికంగా సమాన స్థానం కల్పించి దేశానికే దశా దిశా నిర్దేశించిన వ్యక్తి అంబేద్కర్ ని అన్నారు. ఆయన ఆశయాలను కొనసాగిస్తూ ముందడుగు వేస్తున్న వ్యక్తి జగన్ ని అన్నారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు పెద్ద పీట వేసి వారి అభివృద్ధికి పాటు పడుతున్నమన్నారు.కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ దళిత నాయకులు కందుల ఎజ్రా , సుజాత పాల్, ప%శీ% గులూరి విజయ్ కుమార్, న్యాయవాది మల్లెల అశోక్ , తలారి నాని , మార్క్ గాబ్రియల్, నేలటూరి మురళి , ప్రశాంత్, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, కార్పొరేషన్ల దిరెక్టర్లు - చైర్మన్లు, వార్డ్ ఇంఛార్జిలు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ అంబేద్కర్ కు తెదేపా నేతల ఘన నివాళి



నరసాపురం, డిసెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా మంగళవారం నియోజకవర్గ తెదేపా ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, పార్టీ సీనియర్ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి రామ్మోహన్ నాయుడుల ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు స్థానిక అంబేద్కర్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళు లర్పించారు. ఈ సందర్భంగా పొత్తూరి రామరాజు, కొవ్వలి రామ్మోహన్ నాయుడులు మాట్లాడుతూ నిమ్న కులంలో పుట్టిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాల్యంలో ఎన్నో కష్టాలను అనుభవించి అకుంఠిత పట్టుదలతో ఉ న్నత విద్యాభ్యాసం చేశారని భారత రాజ్యాంగ నిర్మాతగా, ప్రపంచ మేధావులలో ఒకరిగా పేరుగాంచారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు కొప్పాడ రవీంద్రనాథ్ ఠాగూర్ కొల్లు పెద్దిరాజు గుబ్బల నాగరాజు వాతాడి ఉమామహేశ్వరరావు జోగి పండు కాగిత వెంకటేశ్వరరావు మల్లాడి మూర్తి ఎండి మౌలాలి ఖాన్, కోరాడ పాపారావు, భారీ సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌కు ఘన నివాళులర్పించిన కటికల రవికుమార్



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేడ్కర్ ఆలోచనా విధానాన్ని ఆలోచనలను తీసుకు వెళ్లేందుకు కృషి చేయాలని ఏపీ పార్స్ రాష్ట్ర కో ఆర్డినేటర్ కటికల రవికుమార్ అన్నారు.మంగళ వారం నాడు 66 వ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా గుంటూరు లాడ్జి సెంటర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. రవికుమార్ మాటలో దేశంలో అత్యధిక అణగారిన వర్గాలకు అయన వెనలేని సేవలు చేశారని కొనియాడారు.రాష్ట్ర అంబేద్కర్ కీ ఛానల్ ఇంచార్జి గురజాల శ్రీనివాసరావు మాట్లాడుతూ అంబేద్కర్ కలలు కన్న దళిత బహుజన రాజ్యాధికారం పార్స్ ద్వారా సాధ్యం అయుతుందని పేర్కొన్నారు.ఇంకాఈ కార్యక్రమం లో పార్స్ గుంటూరు పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జి రామిశెట్టి బాలస్వామి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆసియా సాధనకు అందరూ కృషి చేయాలని ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమం లో బండ్లమూడి స్టాలిన్,( ప్రత్తిపాడు అసెంబ్లీ ఇంచార్జి) గుంటూరు వెస్ట్ నియోజక వర్గ ఇంచార్జి ఎస్కే కామార్జాహ, పార్స్ తాడికొండ ఇంచార్జి గొనా మరియమ్మ,పార్స్ నేతలు పి క్రాంతి,ఏం గౌరీ,పి ప్రసాద్,పి శ్రీను,బి రాహేలు,కే దేవరాజు, జి అనిల్ తదితరులు పాల్గొని ఘనంగా నివాళులు అర్పించారు.



తిరుపతి లోని ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో ఏర్పాటు చేసిన అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పరమశివన్ గారు, k.Nageswara rao bhavan secretary, M.త్యాగరాజు ఎస్సీడబ్ల్యూఏ దిస్ట్ సెక్రెటరీ, P.Indramuni, రామచంద్రయ్య, రాజేంద్రప్రసాద్, k.Chandrababu Naidu తదితరులు పాల్గొన్నారు. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించారు.



అంబేద్కర్ యువజన సంఘం తిరుపతి ప్రెసిడెంట్ అయినటువంటి పాండవీటి గిరి వారి ఆధ్వర్యంలో పద్మావతి కాలేజ్ సర్కిల్లో అంబేద్కర్ పార్కులో అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కరించుకొని ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు,పాల్గొన్నవారు పంద్రవేటి గిరి యూత్ అధ్యక్షులు జి రామచంద్రయ్య, వెంకటేష్,రవివర్మ అసిస్టెంట్ ప్రొఫసర్, మాలకొండయ్య వెంకటస్వామి యూత్ ప్రతాప్ , మొదలగువారు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరూ ఉండాలి..



పల్నాడు జిల్లా .నరనరావుపేట. డిసెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి.)అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉండాలని ఎమ్మార్పీఎస్ ఎస్ జిల్లా అధ్యక్షులు చింతిరాల మీరయ్య మాదిగ అన్నారు. సోమవారం అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్నారు. పట్టణంలోని గడియార స్తంభం సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మీరయ్య మాదిగ మాట్లాడుతూ ప్రపంచంలో అంబేద్కర్ ను ప్రపంచ మేధావిగా గుర్తించారని అన్నారు. ప్రజల కోసం ప్రజల సంక్షేమం కోసం కుటుంబాన్ని కూడా దూరం చేసుకున్నారని అన్నారు. రాజ్యాంగ నిర్మాత అయిన బిఆర్ అంబేద్కర్ వర్ధంతిని ప్రపంచమంతా ఘనంగా జరుపుకుంటారని అన్నారు. రాజ్యాంగాని రచించి ఎన్నో ముఖ్యమైన సందేశాలను అందులో పొందుపరిచారని అన్నారు. ప్రతి రాజకీయ పార్టీ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పనిచేయాలని అన్నారు. ఈరోజు ప్రభుత్వాలు రిజర్వేషన్లు ఇస్తున్నాయంటే అవి అంబేద్కర్ పెట్టిన భిక్ష అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాజ్యాంగ ఫలాలు అందరికీ అందినప్పుడే అంబేద్కర్‌కి నిజమైన నివాళి: ఒమ్మి రఘురామ్



జగ్గంపేట ప్రజాపాలన ప్రతినిధి. భారత రాజ్యాంగ నిర్మాత,బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతీ డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి వర్ధంతి సందర్భంగా ఈరోజు వై యస్ ఆర్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, రామచంద్రాపురం అసెంబ్లీ పార్టీ పరిశీలకులు ఒమ్మి రఘురామ్ ఆధ్వర్యంలో నిర్వహించారు, పట్టణంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు, ఈ సందర్భంగా రఘురామ్ మాట్లాడుతూ అంబేద్కర్ కొందరివాడు కాదని అందరివాడు అని అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాతగా భారత దేశ పరిపాలనా విధానానికి ఆయన రాజ్యాంగం అనే గొప్పదర్మ శాస్త్రంను మనకందించారని, ఆ రాజ్యాంగ ద్వారానే మనందరికీ హక్కులు లభించాయని, స్వేచ్ఛగా స్వతంత్రంగా బ్రతగగలుగుతున్నామని, ఏ చట్టం రూపు దిద్దుకోవాలన్నా ఈ రాజ్యాంగమే మూలధారమన్నారు. రాజ్యాంగ వచ్చి ఇన్ని సంవత్సరాలు అయినా రాజ్యాంగ ఫలాలు అందరికీ అందడం లేదన్నారు, రాజ్యాంగ ఫలాలు అందరికీ అందినప్పుడే అంబేద్కర్ గారికి నిజమైన నివాళి అని రఘురామ్ అన్నారు. రాజ్యాంగం గురించి ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆ దిశగా అందరూ ప్రయత్నించాలన్నారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి జయరాజు, ఆకుల శ్రీధర్,గొల్లపల్లి శ్రీను,నీలపల్లి అప్పారావు,కడితి సతీష్, పడాల రాజేష్, బంటు బుజ్జిబాబు, కడితి సురేష్, పోతుల వీర్రాజు,పట్టిగుళ్ల దుర్గాప్రసాద్, కొల్లు సతీష్, వైభోగుల దుర్గాప్రసాద్,ఇసరపు సురేష్ తదితరులు పాల్గొన్నారు

## సామాజిక ప్రజాస్వామిక విమోచనోద్యమ కారుడు. డా,, బి.అర్.అంబేడ్కర్



గుంటూరు. ప్రజాపాలన ప్రతినిధి: –సమాజంలో అన్ని మార్పు కోసం నిరంతరం కృషి చేసిన మహనీయులు తన ప్రాణాలను సైతం లెక్క చేయకుండా నిరంతరం సామాజిక ప్రజాస్వామిక విలువలకు కట్టుబడి నిరంతరం కృషి చేసిన మహనీయులు మాన.డా,,బి.అర్.అంబేడ్కర్ అన్ని భీమ్ భారత్ రాష్ట్ర అధ్యక్షులు పాగళ్ళ ప్రకాష్ తెలిపారు .మంగళవారం అరండల్ పేటలో అంబేడ్కర్ 66వ. వర్ధంతి సభ జరిగింది. ఈకార్యక్రమానికి భీమ్ భారత్ జిల్లా నాయకులు యర్రగుంట్ల సుజాత రావు అధ్యక్షవహించగా ముఖ్య అతిథిగా పాగళ్ళ ప్రకాష్ పాల్గొని మాట్లాడుతూ భారత సమాజంలో సామాజిక న్యాయం కోసం యస్సీ .యస్టీ,మైనార్టీ ప్రజల హక్కుల కోసం నిరంతరం కృషి చేయటమే కాక ఈదేశం సస్యశ్యామలంగా ఉండాలని ఆయన సూచించారు.అదేవిధంగా స్త్రీల అభ్యున్నతికి చట్టాలు రూపొందించింది హిందూ కోడ్బిల్లు రూపొందించి, ప్రధానంగా నాలుగు అంశాలు పై దృష్టి పెట్టి ఒకటి స్త్రీలకు ఆస్థిహక్కు, 2.స్త్రిలకు విడాకుల హక్కు, 3.స్త్రిలకు మళ్ళీ వివాహం చేసుకునే హక్కు ,4.స్త్రి పురుష సమానత్వ హక్కులను కల్పించిన డా,, అంబేడ్కర్ . భారతదేశంలో ప్రతి పౌరుడు కోసం నిరంతరం హక్కుల పరిరక్షణ కోసం కృషి చేసిన మహనీయులు.డా,,బి.ఆర్.అంబేడ్కర్ అని పాగళ్ళ ప్రకాష్ తెలిపారు. ఈకార్యక్రమంలో ముందుగా.డా,,బి.అర్. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలతొ ఘననివాళులు అర్పించారు .నివాళులు అర్పించిన వారిలో భీమ్ భారత్ రాష్ట్ర నాయకులు దొడ్డ ప్రసాద్. జెల్ది.మోహన్, అంకయ్య భీమ్ భారత్ జిల్లా మహిళా నాయకులు రావినూతల కమల కుమారి. .బాజి ,డి.స్వప్న పాల్గొని ప్రసంగించారు.

## దళిత గిరిజన ప్రజల సంక్షేమాన్ని నిర్వీర్యం చేస్తున్న వై.యస్.సి.పి.ప్రభుత్వం: నక్కా.ఆనందబాబు..



.గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: –రాజ్యాంగేతర శక్తులు గా మారిన వై.సి.పి.నాయకులు ప్రజల బాగోగులు చూడకుండా, రాష్ట్రాన్ని అధోగతి పాలు చేసారని టి.డి.పి.నాయకులు నక్కా.ఆనందబాబు తెలిపారు. .

.ఈ రోజు గుంటూరు లో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతి సందర్భంగా పట్టణ లోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో ఘన నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాబాసాహెబ్ గారి ఆశయాన్ని తూట్లు పొడిచి,రాజ్యాంగాన్ని అమలు పరచకుండా,,ప్రజలను పట్టించు కొనకుండా,వారిష్టాను సారంగా పరిపాలన చేస్తున్నారని,త్వరలోనే ప్రజలు తెలుసు కుంటారని,బాబాసాహెబ్ గారి బాటలో నడవని ఏ ప్రభుత్వ మైనా పతన మవ్వాల్సిందేనని తెలిపారు

## బహుజన సమాజ్ పార్టి తోనే బహుజన రాజ్యాధికారం సాధ్యం: బొంతా.నాగేశ్వరరావు



గుంటూరు, ప్రజాపాలన ప్రతినిధి: –బాబాసాహెబ్ గారు ఆశించిన బహుజన రాజ్యాధికారం రావాలంటే. బి.యస్.పి. తోనే సాధ్యమని ఆ పార్టీ గుంటూరు జిల్లా అధ్యక్షులు బొంతా.నాగేశ్వరరావు తెలియచేసారు. ..ఈ రోజు బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతి సందర్భంగా గుంటూరు పట్టణం లోని అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగినది. ఆ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ. .ఈ దేశం లో దళిత,గిరిజన, బహుజన,మహిళ లు అందరి జీవితాలలో వెలుగులు నింపిన మాహానుభావులు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ గారని,,అలాంటి వారి జీవితాలలో ఈ ప్రభుత్వాలు చీకట్లు నింపాయని,,ఈ దేశం సుభిక్షంగా వుండాలంటే అంబేద్కర్ గారు మనకు ఇచ్చన ఓటును మనం బహుజన సమాజ్ పార్టి గుర్తు అయిన ఏనుగు గుర్తు పై ఓటు వేసి,కుమారి మాయావతి ని ప్రధానమంత్రిని చేయాలని,, అప్పుడే బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆశించిన బహుజన రాజ్యాధికారం వస్తుందని తెలిపారు. .ఈ సందర్భంగా, చిరుతగండ్ల.వాసు,చరబండ రాజు,తదితర నాయకులు పాల్గొన్నారు.

# అంబేద్కర్‌కు ఘన నివాళులు అర్పించిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ



సత్తెనపల్లి ప్రజాపాలన :సత్తెనపల్లి : భారత రత్న డా. బీ అర్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతిని పురస్కరించుకొని వారికి ఘన నివాళులు అర్పించిన సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నాయకులు. నివాళ్ళు అర్పించిన వారు రాష్ట్ర పార్టీ కార్యదర్శి చౌట శ్రీనివాసరావు , జిల్లా అధికార ప్రతినిధి ఆళ్ల సాంబయ్య, జిల్లా కార్యదర్శి బత్తుల చంద్రశేఖర్, పట్టణ పట్టణ పార్టీ అధ్యక్షులు కటకం రామకృష్ణ , రాజుపాలెం పార్టీ అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు , కౌన్సిలర్ కంభంపాటి అబ్రహం , నియాజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు రాఘవ, పచ్చల నాగేశ్వరరావు , సర్వేపల్లి సీతయ్య ,జాన్ బాబు , లోకేశ్వరావు , పీలా సాంభశివరావు, మారెళ్ళ స్వామి , పాడి వెంకటేశ్వర్లు , దమ్మాలపాటి ఎల్లయ్య, కొబ్బరి సుబ్బారావు , కోర్నే శ్రీనివాసరావు కంచర్ల శ్రీను లు పాల్గొని ఘన నివాళి అర్పించారు .

## సామాజిక సాధికారికతకు కృషి చేసిన అంబేద్కర్: మంత్రి అంబటి



సత్తెనపల్లి: ప్రజాపాలన: దేశంలోని అణగారిన వర్గాల ఆర్థిక, సామాజిక సాధికారికతకు అంబేద్కర్ చివరి వరకూ పోరాటం చేశారని, ఆ మహనీయుని ఆశయాల సాధనే ఘనమైన నివాళి అని రాష్ట్ర జలవనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని నియోజకవర్గ కార్యాలయంలో అంబెద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయల రాజనారాయణ ఇతర ముఖ్య నాయకులు ఉన్నారు. ఈ సందర్భంగా అంబటి మాట్లాడుతూ రాజ్యాంగ పరిషత్తు సభ్యునిగా అంబేద్కర్ విశేష శ్రమకోర్చి రాజ్యాంగ రచన చేయడం ఆయన శేష జీవితంలో ప్రముఖమైన ఘట్టమన్నారు.వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నిమ్మకాయ ల రాజనారాయణ మాట్లాడుతూ బాల్యంలోనే అడుగడుగునా బాధలకు, అవమానాలకు గురియై, బీదరికాన్ని ఎదుర్కొంటూ స్వయంకృషితో, స్వీయప్రతిభతో స్వతంత్ర భారతదేశంలో కేంద్రమంత్రి పదవిని అలంకరించిన మహామనీషి బాబాసాహెబ్ అంబేద్కరన్నారు. క్రమంలో మున్సిపల్ నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, వైస్ చైర్మన్ నాగూర్ మీరాన్, కోటేశ్వరావు నాయక్, నకరికల్లు మండల కన్వీనర్ భవనం రాఘవరెడ్డి, ముప్పాళ్ళ నాయకులు ఏంజేఆర్ లింగారెడ్డి, మక్కెన అచ్చయ్య, కోడిరెక్క దేవదాసు, రవి రాజా, పెండం బాబురావు, జైపాల్, వెలుగూరి శరత్ తదితరులున్నారు.

## డా.అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.6: భారత నిర్మాత, భారతరత్న డా. బీ.ఆర్. అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా బాపట్ల పట్టణం, అంబేద్కర్ కూడలిలో గల ఆ మహనీయుని విగ్రహానికి తెలుగుదేశం పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘన నివాళు లు అర్పించిన బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్ ఛార్జ్ వేగేశన నరేంద్ర వర్మ.బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని బీ.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన వేగేశన నరేంద్ర వర్మ.ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన నరేంద్ర వర్మ సమాజంలోని అన్ని వర్గాలకు సమ న్యాయం జరిగేలా,అందరికి హక్కులు అమలు అయ్యేలా బీ.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రచించి అమలులోకి తీసుకొచ్చారు.నేటి వైసీపీ ప్రభుత్వంలో రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరుస్తూ తమ సొంత రాజ్యాంగాన్ని అమలు చేస్తున్నారు.ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి ఒక్కరికి వారి హక్కులు పొందేలా రాజ్యాంగంలో ఉంటే ఈ అరాచక ప్రభుత్వం వ్యవస్థ లను అడ్డుపెట్టుకుని ప్రజల హక్కులను హరిస్తుంది.రాజ్యాంగం మనకు కల్పించిన హక్కులు సరిగా అమలు కావాలంటే ఈ ప్రభుత్వాన్ని గద్దె దించి మరలా తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలి.అంబేద్కర్ జీవితం భావి తరాలు ఆదర్శంగా తీసుకొని వారి ఆశయసాధన కు కృషి చేయాలి అని నరేంద్ర వర్మ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 66వ వర్ధంతి ఘన నివాళులు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా తూర్పుగోదావరిజిల్లా గోకవరం స్థానిక అంబేద్కర్ సెంటర్ లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి దళిత నాయకులు గునిపే భరత్, మోటపర్తి ఆనంద్, జక్కల బాపిరాజు,కొండేటి కృష్ణ, బొబ్బర్ల చంటి పూల మాలలు వేసి ఆయనకు ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా విలేఖరిలు సమావేశంలో మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలను గునిపే భరత్ గుర్తు చేసారు. రాజకీయ సామాజిక సాంస్కృతిక విప్లవం మరణించిన ఆ రోజు డిసెంబర్ 6 అని, భారతదేశంలో కొనసాగుతున్న అనాగరిక వ్యవస్థపై అంతర్జాతీయ వేదికలపై గళమెత్తిన ప్రపంచ మేధావి అంబేద్కర్ అని, అణచివేతలపై తిరుగుబాటు చేసిన దళిత సూరీడు అంబేద్కర్ అని, ఉద్యోగులకు,కార్మికులకు,కర్షకులకు హక్కులు కల్పించిన కార్మిక నాయకుడు అంబేద్కర్ అని, మహిళల హక్కుల సాధించడం కోసం తన మంత్రి పదవికి రాజీనామా చేసిన స్త్రీ అభ్యుదయవాది అంబేద్కర్ అని, ఆయన భౌతికంగా మన మధ్యన లేకపోయినా రాజ్యాంగం రూపంలోను దేశ నిర్మాణంలోను అంబేద్కర్ బ్రతికే ఉన్నారని.. అస్తమించని సూరీడు అంబేద్కర్ అని అన్నారు, నేడు యువత అంబేద్కర్ ను ఆదర్శంగా తీసుకుని, ఆశయ సాధనకు,రాజ్యాంగ పరిరక్షణకు కృషి చేయాలని భరత్ సూచించారు. ఈ కార్యక్రమంలో గునిపే భీమరాజు,నక్కా రామరాజు, యేలేటి పండుబాబు, కొంగరపు రాజు ఇసుకపాటి రాజు,ఇనపాల ప్రసాద్,ఇజ్జిన వెంకట్, జక్కల వెంకటేశ్వరరావు, జక్కల చిన్ని వడ్లపాటి పవన్,పినిపే అభిషేక్,కొల్లపు సురేష్, కొల్లపు చంటి,కొల్లపు చందు,కడుగుల వెంకట గోసాల ధర్మరాజు,మచ్చా సతీష్,పిల్లి రాజీవ్ ,గునిపే బాలచంద్ర, తదితరులు పాల్గొన్నారు.

## భారత రత్న డా" అంబేద్కర్ 66వ వర్ధంతి



గోకవరం ప్రజా పాలన ప్రతినిధి తూర్పుగోదావరి జిల్లా గోకవరం ఏపీఎస్ ఆర్టీసీ డిపో లో భారత రత్న డా" బి.అర్. అంబేత్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా ఆర్టీసి. ఎస్సీ. ఎస్టీ .ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పైడిమళ్ళ లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో అంబేత్కర్ చిత్రపటానికి డిపో మేనేజర్ . రామన్న పూలమాల వేసి నివాళులర్పించారు. విలేకరుల సమావేశంలో డీ.యం మాట్లాడుతూ. ప్రపంచ దేశాల లో అందరికన్నా తెలివైన వాడిగా ఈరోజున కోనియాడబడుతున్న మన దేశముద్దుబిడ్డ, నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ అనీ లక్ష్మణ్ రావు తెలిపారు. ఏ కార్యక్రమాలు డిపోలో చేయాలనుకున్నా నాయొక్క పూర్తి సహకారం అందిస్తూ ఉంటానని అసోసియేషన్ వారికి మాట ఇచ్చారు. జిల్లా అధ్యక్షుడు లక్ష్మణ్ రావు మాట్లాడుతూ.. ఈరోజున మేము ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలు అన్ని రంగాల్లోనూ ముందు ఉన్నాము అంటే అది అంబేత్కర్ గారి దయ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో డిపో సూపర్డెంటెంట్ అప్పారావు, ఆయా యూనియన్ నాయకులు అక్కిరెడ్డీ కృష్ణ పదిలం శ్రీను, నల్లా సత్తిబాబు, లండా శ్రీను, తేలు బాబురావు, ఆర్. వి.రావు, ఎడిసి రాజు , మరియు డిపో ఉద్యోగులు పాల్గొన్నారు.

## జిపిడిపి . బిపిడిపి ప్రణాళిక పై 4 రోజులు శిక్షణ తరగతులు



గోకవరం:ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండల పరిషత్ కార్యాలయం నందు డిపిడిపి బిపిడిపి 2022- 23 ప్రణాళికపై నాలుగు రోజులు గ్రామ సర్పంచులు ఎంపీటీసీలు సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శులకు శిక్షణ తరగతులు నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గోకవరం ఎంపీపీ సుంకర శ్రీవల్లి వీరబాబు పాల్గొని శిక్షణ తరగతులను ప్రారంభించారు ముందుగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో వైసీపీ గోకవరం టౌన్ అధ్యక్షులు చింతల అనిల్ కుమార్ వైఎస్ ఎంపీపీ మడికి మైనర్ బాబు ఈఓపిఆర్డీ ఎం రాజేశ్వరరావు ఏఓ శ్రీనివాస్ దొర సర్పంచ్లు ఎంపీటీసీలు కార్యదర్శిలు సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ వర్ధంతి



ఫిరంగిపురం ప్రజా పాలన ప్రతినిధి: మంగళవారం భారతరత్న అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా అమీనా బాద్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన గ్రామ పంచాయతీ అభివృద్ధి కమిటీ ఛైర్మన్ ఆనంద్ మరియు పంచాయతీ కార్యదర్శి గారు,గ్రామ నాయకులు, ఫిరంగిపురం మండల మాల మహానాడు నాయకులు యనమాల.ప్రకాష్ ,కాకి.రామారావు, రాయపూడి. ప్రసాద్,తురకా.ప్రసాద్, అమర్లపూడి.రత్నం.. మేరుగ. నరసింహారావు, మేరుగ. య్షెహాను..గ్రరా పంచాయితి సిబ్బంది, వార్డు సభ్యులు,గ్రామ ప్రజలు పాల్గొన్నారు .



ప్రజాపాలన
సంపాదకీయం
బుధవారం 07, డిసెంబరు 2022

## ఇకనైనా కావాలి, ఓ శాశ్వత ఎస్సార్సీ!

ఈశాన్య భారత రాష్ట్రం మేఘాలయ విభజన అనివార్యమా? ఉమ్మడి అసోంలోని ఖాసీ, గారో, జైంతియా జిల్లాలతో 1972 జనవరి 21న మేఘాలయ రాష్ట్ర మేర్పడింది. స్వర్ణోత్సవ సంవత్సరంలో గారోలాండ్ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్ ఉధృతమవుతోంది. కారణమేమిటి? 2024లో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకునే ఈ డిమాండ్ చేస్తున్నారా? లేక, మన దేశ అంతర్గత సరిహద్దుల ఏర్పాటే లోపభూయిష్టమా? ముఖ్యంగా ఈశాన్య భారత రాష్ట్రాలలో ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకై డిమాండ్లు తరచు రావడం సాధారణమైపోయింది. ప్రాంతీయ ఆకాంక్షలను సంతృప్తి పరిచేందుకు, ఆయా ప్రాంతాల అభివృద్ధి అవసరాలను సంపూర్ణంగా తీర్చేందుకు 'స్వతంత్ర జిల్లా మండళ్లు' (అటానమస్ డిస్ట్రిక్ట్ కౌన్సిల్– ఎడిసి) ఉన్నప్పటికీ ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటుకు డిమాండ్ ఎందుకు ముమ్మరమవుతోంది? అసోం, మేఘాలయ, త్రిపుర, మిజోరంలలో ఆదివాసీ తెగలు నివశించే ప్రాంతాల పరిపాలనకు సంబంధించిన నిబంధనలు (భారత రాజ్యాంగ ఆరవ షెడ్యూలు) ఒక్క షిల్లాంగ్ మునిసిపాలిటీకి మినహా మేఘాలయలోని ఇతర ప్రాంతాలన్నిటికీ పూర్తిగా వర్తిస్తాయి. అయినా వేర్పాటు వాదం ఎందుకు ప్రబలుతోంది? ఎన్నికల ప్రయోజనాలను ఆశించే గారోలాండ్ ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్నారనే అనుకుందాం. అయినా తప్పుపట్టాల్సిన అవసరమేమిటి? 1947లో బ్రిటిష్ వలస పాలన నుంచి విముక్తమయినప్పుడు గానీ లేదా 1972లో ఈశాన్య భారత రాష్ట్రాలను పునర్వ్యవస్థీకరించినప్పుడు గానీ ఆయా రాష్ట్రాల సరిహద్దులను నిర్ణయించిన తీరుతెన్నులు సమంజసమైన రీతిలో లేవు. దీనిపై ప్రజల అసంతృప్తిని, నిరసనలను పరిగణనలోకి తీసుకోకపోతే ఎలా? స్వతంత్ర రాష్ట్ర ప్రతిపత్తి కోసం ఈశాన్య భారతంలోనూ దేశవ్యాప్తంగా ఇతర ప్రాంతాలలోనూ ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటు కోసం ఆందోళనలు జరుగుతున్నాయి. నాగాలాండ్లోని ఆరు సరిహద్దు జిల్లాలు తమకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కల్పించాలని డిమాండ్ చేస్తున్నాయి. అలాగే తిప్రలాండ్ (ప్రస్తుత త్రిపుర రాష్ట్రంలోని గిరిజన ప్రాతాలు), బోడోలాండ్ (అసోంలోని బోడో ఆదివాసీ తెగల ప్రాంతాలు), అలాగే అసోంలోని స్వయం ప్రతిపత్తి ప్రాంతాలు కర్బి అంగ్లోంగ్ –దిమాస తమకు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కోరుతున్నాయి. అలాగే బెంగాల్లో గూరా?లాండ్, కమతాపుర ప్రాంతాలు కూడా ప్రత్యేక రాష్ట్రాన్ని డిమాండ్ చేస్తున్నాయి. మణిపూర్లో కుకిలాండ్, ప్రస్తుతం కేంద్ర పాలిత ప్రాంతంగా ఉన్న లద్దాఖ్ మొదలైనవి ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తిని కోరుతున్నాయి. సరే అసోం– మేఘాలయ మధ్యనే కాకుండా మహారాష్ట్ర, కర్ణాటక, ఆంధ్రదేశ్ తెలంగాణ మధ్య కూడా సరిహద్దు వివాదాలు, ఘర్షణలు చెలరేగుతున్నాయి. ప్రత్యేక రాష్ట్రాల డిమాండ్పై భారత పార్లమెంటు ఏడేళ్ల క్రితం చివరిసారి చర్చ జరిపింది. తెలుగు భాషా రాష్ట్రమైన ఆంధ్రప్రదేశ్ను తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లుగా విభజిస్తూ నిర్ణయం తీసుకుంది. భాషా ప్రయుక్తత సూత్రం ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగినప్పుడు ఆంధ్ర–కర్ణాటక, ఆంధ్ర–ఒడిషాల మధ్య సరిహద్దు వివాదాలను కూడా పార్లమెంటు గతంలో ఒక కొలిక్కి తీసుకువచ్చింది. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య సరిహద్దు వివాదాలతో పాటు మహారాష్ట్ర –కర్ణాటకల మధ్య సుదీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సరిహద్దు వివాదాన్ని పరిష్కరించే భాధ్యత పార్లమెంటుపై ఉన్నది. ఈ పరిణామాలు సూచిస్తున్నదేమిటి? దేశీయ సరిహద్దులను పునః పరిశీలించేందుకు ఒక 'శాశ్వత రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ సంఘం' (స్టేట్స్ రీ–ఆర్గనైజేషన్ కమిషన్ – ఎస్సార్సీ) ఉండి తీరాలనే కాదూ? 1955లో జస్టిస్ ఫజల్ అలీ నేతృత్వంలోని ఎస్సార్సీ వలే నిర్దిష్ట ప్రమాణాలే ప్రతిపాదిత శాశ్వత ఎస్సార్సీకి కూడా తప్పనిసరిగా ప్రాతిపదిక కావాలి. ఒక నది లేదా ఒక పరివాహక ప్రాంత సంబంధిత జల వివాదాల ట్రిబ్యునల్స్కు బదులుగా ఒక శాశ్వత నదీజలాల ట్రిబ్యునల్ను ఏర్పాటు చేయాలని కేంద్ర ప్రభుత్వం యోచిస్తోంది కదా. మరి అంతర్గత సరిహద్దుల నిర్ణయం, పునర్ నిర్ణయం విషయమై కూడా ఒక శాశ్వత ఎస్సార్సీని ఏర్పాటు చేయడంపైన కేంద్రం తన దృష్టిని సారించవలసిన సమయమాసన్నమయింది. శాశ్వత ఎస్సార్సీ ఏర్పాటుతో భారతదేశ సమైక్యత, సమగ్రత మరింత పటిష్ఠమవుతాయనడంలో సందేహం లేదు. స్వాతంత్ర్యానంతరం సమైక్య భారతదేశాన్ని నిర్మించేందుకు సర్దార్ పటేల్ చేసిన కృషిని శాశ్వత ఎస్సార్సీ ద్వారా మరింత ముందుకు, మరింత సమున్నతికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత ఈ తరం వారిపై లేదూ? వర్తమాన భారత్ రాజకీయ వాస్తవాలపై ఒకసారి పర్యాలోచన చేయండి. మధ్య భారతంలో బుందేల?ండ్, విదర్భ ప్రాంతాలు ప్రత్యేక రాష్ట్ర ప్రతిపత్తికి ఆరాటపడుతున్నాయి. ఇక బెంగాల్, ఈశాన్య భారత ప్రాంతాల గురించి ప్రత్యేకంగా చెప్పవలసిన అవసరం లేదు. ఈ ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లు అన్నిటినీ కేంద్రం సమగ్రంగా పరిశీలనలోకి తీసుకోవాలి పార్లమెంట్ను విశ్వాసంలోకి తీసుకుని ప్రతిపాదిత శాశ్వత ఎస్సార్సీకి యుక్తమైన ప్రమాణాలను నిర్దేశించాలి. వాటి వెలుగులో ప్రత్యేక రాష్ట్ర డిమాండ్లపై హేతుబద్ధమైన నిర్ణయాలు తీసుకోవాలి. దేశ అంతర్గత సరిహద్దులను సర్దుబాటు చేసేందుకు ముందుగా నిర్ణయించిన నిర్దిష్ట ప్రమాణాలు లేదా ఒక 'ఫెడరల్ ఇండెక్స్' తప్పనిసరిగా ఉండి తీరాలి. దురదృష్ట వశాత్తు 2014లో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ను విభజించి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్లను ఏర్పాటు చేయడమనేది ఎలాంటి నిర్ణీత ప్రమాణాల ప్రాతిపదికన జరగలేదు. అంతకు ముందు 2000 సంవత్సరంలో ఉత్తరాఖండ్, ఛత్తీస్గఢ్, జార?ండ్ల ఏర్పాటును కూడా అలానే చేశారు. రాజకీయ అగత్యాల ఆధారంగానే ఆయా ప్రత్యేక రాష్ట్రాల ఏర్పాటు సంభవించింది. 1956లో ఎస్సార్సీ నివేదిక ఆధారంగా రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణ జరిగింది. అంతకు ముందు బ్రిటిష్ ఇండియాలో సైతం 1935, 1930, 1919లో కొన్ని రాష్ట్రాలను విభజించి కొత్త రాష్ట్రాలను ఏర్పాటు చేయడం కూడా నిర్ణీత ప్రమాణాల ఆధారంగానే జరిగింది. దేశీయ సరిహద్దుల సమస్యను పరిష్కరించేందుకు కేంద్ర ప్రభుత్వం పూనుకుంటే కేవలం ఒక శాశ్వత ఎస్సార్సీని నియమించడమే కాకుండా, అంతర్గత సరిహద్దుల నిర్ణయం, పునః నిర్ణయానికి నిర్దిష్ట ప్రమాణాలను నిర్దేశించి తీరాలి. 1955లో జస్టిస్ ఫజల్ అలీ నేతృత్వంలోని ఎస్సార్సీ భాషా ప్రయుక్తత సూత్రం ప్రాతిపదికన రాష్ట్రాల పునర్వ్యవస్థీకరణకు సిఫారసులు చేసింది. ప్రతిపాదిత శాశ్వత ఎస్సార్సీకి ప్రాంతీయ సాంస్కృతిక అస్తిత్వాలు, ఉమ్మడి చరిత్ర, స్వయం పాలన ఇత్యాది ప్రమాణాలను కూడా నిర్దేశించాలి. ఇలా జరిగినప్పుడు మాత్రమే దేశీయ సరిహద్దుల నిర్ణయంలోని లోపాలు, లొసుగులు తొలగిపోగలవు. ఈ ప్రపంచీకరణ యుగంలో దేశ అంతర్గత సరిహద్దులను పునర్ నిర్ణయించాల్సిన అవసరమేమిటి? దీనికి సమాధానం ప్రపంచీకరణే అని చెప్పక తప్పదు. ఎందుకంటే పొరుగు దేశం చైనాకు దీటుగా అగ్ర రాజ్యంగా ఎదిగేందుకు దేశీయ సరిహద్దులను పునర్ నిర్ణయించాల్సిన అవసరముంది.

# సభ్యత మరచిన కాంగ్రెస్ నేతలు!



'మీప్రభుత్వం గత ఎనిమిదేళ్లుగా చేపట్టిన పనులను ఎవరూ విస్మరించలేరు. ఒక్కరోజు కూడా విశ్రమించకుండా మీరు దేశం కోసం పని చేస్తున్నారు. కొంచెమైనా విశ్రాంతి తీసుకో..' అని ప్రధాని మోదీకి సొంత సోదరుడు సోంభాయి మోదీ చెప్పారు. ఈ అభిప్రాయం మోదీ సోదరుడికే కాదు, దేశంలో ప్రతి ఒక్కరికీ ఉన్నది. 2014లో ప్రధానమంత్రి పదవీ బాధ్యతలు చేపట్టినప్పటి నుంచీ ఆయన అవిశ్రాంతంగా రోజుకు 16 గంటలకు పైగా పనిచేస్తున్నారు. గత నెల 14%--%16 తేదీల్లో ఇండోనేషియాలో జీ–20 సదస్సుకు హాజరయి వచ్చిన రోజు నుంచి చూస్తే ఆయన ఏ ఒక్కరోజూ ఖాళీగా లేరు. ప్రతీ రోజూ ఏదో ఒక అభివృద్ధి కార్యక్రమంలో పాల్గొనడమే కాదు, పార్టీ కార్యక్రమాలను కూడా ఆయన ఏ రోజూ విస్మరించలేదు. గుజరాత్ ఎన్నికల్లో అయితే తానొక్కడే అన్నీ అయి ప్రతిపక్షాలతో అరివీర భయంకరుడిలాగా మోదీ పోరాడారు. గుజరాత్ ఎన్నికల్లో కేంద్ర బిందువు ఎవరైనా ఉన్నారంటే ఆయన మోదీ తప్ప మరెవరూ కాదు. ఆ రాష్ట్రంలో బిజెపి ప్రభుత్వం 27 ఏళ్లుగా అధికారంలో ఉన్నది. ఇన్నేళ్లు ఒక పార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో ప్రభుత్వం పట్ల ప్రజలకు ఎంతో కొంత అసంతృప్తి ఉండక మానదు. అయితే మోదీని చూడగానే గుజరాత్ ప్రజలు అన్నీ మరిచిపోయి యథావిధిగా బిజెపిని ఆదరించడం స్పష్టంగా కనిపించింది. మీరెవరికి ఓటు వేస్తున్నారని ప్రజలను అడిగితే మోదీ సారథ్యంలోని బిజెపికే ఓటు వేస్తున్నామని ప్రతి ఒక్కరూ చెప్పినట్లు మీడియా సైతం తెలిపింది. బిజెపి స్థానిక ప్రభుత్వం పట్ల, స్థానిక ఎమ్మెల్యే పట్ల ఆగ్రహంతో ఉన్న ప్రజలు సైతం మోదీని హర్షాతిరేకంతో స్వాగతం పలికిన దృశ్యాలు సంబంధిత నియోజకవర్గాల్లో కనిపించింది. జీ–20 సమావేశాల నిర్వహణపై దృష్టిసారిస్తూనే, గుజరాత్ ఎన్నికల సమయంలో ప్రతి రెండో రోజూ ఆ రాష్ట్రంలో పర్యటించారు. గత మూడు వారాలుగా ప్రతి రెండో రోజూ 3–4 ర్యాలీల్లో పాల్గొన్నారు. డిసెంబర్ 1న అహ్మదాబాద్లో మోదీ జరిపిన రోడ్ షోను దేశంలోనే అత్యంత చరిత్రాత్మకమైనదిగా అభివర్ణించవచ్చు. ఈ మెగా రోడ్ షోలో దాదాపు పది లక్షలమంది పాల్గొన్నారు. దాదాపు 50 కిమీ పాటు ప్రజలు ముఖ్యంగా యువకులు, మహిళలు పాల్గొన్న ఈ రోడ్ షోను దేశంలోనే అతి పొడవైన, అతి పెద్ద రోడ్ షోగా మీడియా పేర్కొంది. దాదాపు నాలుగు గంటల పాటు జరిగిన ఈ రోడ్ షోలో ప్రధానమంత్రి ఓపెన్ టాప్ జీప్లో కూర్చుని మొత్తం 14 విధానసభ నియోజకవర్గాల్లో ప్రచారం సాగించారు. కనీవినీ ఎరుగని ప్రజా ప్రతిస్పందన చూసిన ప్రతి రాజకీయ విశ్లేషకుడూ గుజరాత్లో గతంలో కంటే అత్యధిక సీట్లతో బిజెపి విజయం సాధిస్తుందని చెబుతున్నారు. మరో ఏడాదిన్నర లోపే దేశంలో సార్వత్రిక ఎన్నికలు జరుగనున్న ఈ తరుణంలో గుజరాత్, హిమాచల్ప్రదేశ్ ఎన్నికల ఫలితాలు దేశంలో ప్రజల మనోభావాలను ప్రతిబింబిస్తాయని చెప్పక తప్పదు. దేశంలో కాంగ్రెస్ పట్ల, ప్రాంతీయ పార్టీల కుళ్లు రాజకీయాలు, అవినీతి భూయిష్టమైన వారసత్వ పాలన చూసిన ప్రజలు నరేంద్ర మోదీ సారథ్యంలో దేశమంతా బిజెపి పాలన కావాలని కోరుకుంటున్నారు. ముఖ్యంగా యువత, మహిళలు బిజెపి వైపు ఆకర్షితులవుతున్నారు. నిర్భయంగా మాట్లాడే, భారతదేశ అస్తిత్వాన్ని, ఆత్మగౌరవాన్ని కాపాడుతూ నిర్ణయాత్మకంగా వ్యవహరించే మోదీ పట్ల ఆకర్షితులు కానివారు అతి తక్కువ. అందుకే అనేక పార్టీలనుంచి ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీనుంచి నేతలు బిజెపికి వలస రావడానికి సిద్ధమవుతున్నారు. మోదీ పట్ల ప్రజల ఆకర్షణ, విశ్వాసం నిరాఘాటంగా కొనసాగుతున్నాయంటే ఆయన చెప్పింది చేస్తారని వారు నమ్మడమే కారణం. మోదీకి ప్రత్యామ్నాయంగా మరో విశ్వసనీయమైన నేత ఒక్కరూ ప్రతిపక్షాల్లో ప్రజలకు కనపడకపోవడం కూడా అందుకు కారణం. విషాదమేమంటే 2017లో నరేంద్రమోదీని కాంగ్రెస్ నేత మణిశంకర్ అయ్యర్ 'నీచ'జాతికి చెందినవాడని ఈసడిస్తే ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే స్వయంగా మోదీని 'వంద తలల రావణుడ'ని విమర్శించారు. ప్రపంచ దేశాల్లో భారత గౌరవాన్ని కాపాడుతూ, ప్రపంచంలో అతివేగంగా అభివృద్ధి చెందుతున్న దేశాల్లో భారత్కు అగ్రస్థానం లభించేందుకు నిరంతరం కృషి చేస్తూ, అయోధ్యలో భవ్యమైన రామమందిరాన్ని నిర్మించేందుకు కారణమైన మోదీని రావణుడుగా కాంగ్రెస్ పార్టీ అభివర్ణిస్తున్నదంటే ఆ పార్టీలో మోదీ పట్ల విద్వేషభావం నరనరాల్లో ఎంతగా పాకిపోయిందో అర్థమవుతున్నది. దేశాన్ని ఆరు దశాబ్దాల పాటు ఏలిన కాంగ్రెస్ దేశంలో అంతరిస్తున్న పార్టీల్లో ఒకటిగా మారుతోంది. ఈ వాస్తవాన్ని భరించలేకనే ఆ పార్టీ నేతలు కుమిలిపోతున్నారని తెలిసిపోతున్నది. మోదీ మీద వ్యక్తిగత దాడులు చేసినప్పుడల్లా ప్రజలు ఆయన పట్ల మరింత అభిమానంతో బిజెపిని గెలిపిస్తున్నారని ప్రతీ ఎన్నికల ఫలితాలు నిరూపిస్తున్నాయి. మోదీ ఇప్పుడు కేవలం గుజరాతీ ప్రజల ఆత్మగౌరవానికే కాదు, మొత్తం భారత ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక కావడమే ఇందుకు కారణం. గుజరాత్ ఎన్నికల్లో సుడిగాలిలా పర్యటించిన నరేంద్రమోదీ సోమవారం ఉదయం ఓటు వేసిన వెంటనే ఢిల్లీకి చేరుకుని దీనదయాళ్ మార్గ్లోని బిజెపి జాతీయ కార్యాలయంలో పార్టీ జాతీయ పదాధికారుల సమావేశాన్ని ప్రారంభించారు. మోదీ ఏ ఒక్క క్షణమూ విశ్రమించరని, పార్టీని కూడా అదే విధంగా పనిచేయిస్తారని దీన్ని బట్టి అర్థమవుతోంది. వివిధ రాష్ట్రాల బిజెపి అధ్యక్షులు, సంస్థాగత ప్రధాన కార్యదర్శులు పాల్గొన్న ఈ సమావేశంలో 2024 లోక్సభ ఎన్నికల్లో పార్టీ విజయం సాధించడానికి అనుసరించాల్సిన వ్యూహం, ప్రజల విశ్వాసాన్ని చూరగొనేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాల గురించి విస్తృతంగా చర్చించారు. ఒక రాష్ట్రంలో ఎన్నికలు గెలిచినంత మాత్రాన విశ్రాంతి తీసుకుని నిదానంగా భావి కార్యాచరణ గురించి ఆలోచించడమనేది మోదీ స్వభావానికి విరుద్ధం. ఎప్పుడూ మరుసటి నిమిషం ఏమి చేయాలని తాను ఆలోచించడమే కాదు, ఇతరులను కూడా ఆలోచింపచేయడం ఆయన లక్షణం. అందువల్లే ఆయన ఆధ్వర్యంలో ప్రభుత్వం నిర్విరామంగా పనిచేస్తుంటే పార్టీ కూడా నిరంతరం చెమటోడ్చి నిత్యం చైతన్యంతో పనిచేయగలుగుతోంది. పార్టీ జాతీయ పదాధికారుల సమావేశాన్ని ప్రారంభించిన కొద్ది గంటలకే ప్రధానమంత్రి నరేంద్రమోదీ జీ–20 గురించి అఖిల పక్షసమావేశం ఏర్పాటు చేశారు. ప్రపంచంలో అతి సంపన్న, అభివృద్ధి చెందిన దేశాలతో కూడిన జీ–20 నాయకత్వం మోదీ ప్రధానమంత్రిగా ఉండగా మన దేశానికి లభించడం మనకెంతో గర్వకారణం. వచ్చే ఏడాది సెప్టెంబర్లో మన దేశంలో జరిగే ప్రతిష్ఠాత్మకమైన జీ–20 శిఖరాగ్ర సమావేశానికి ప్రపంచ దేశాధినేతలందరూ విచ్చేస్తున్నారు. ఈ లోపు మన దేశం 200కు పైగా సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాల్సి ఉంటుంది. ఈ అఖిలపక్ష సమావేశంలో దేశంలోని ముఖ్యమంత్రులు, ప్రతిపక్ష నేతలను ఆహ్వానించి భారతదేశానికి లభించిన విశిష్ట గౌరవాన్ని నిలుపుకునేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి చర్చించడం మోదీ నాయకత్వ శైలికి, టీమ్ స్పిరిట్కు అద్దంపడుతున్నది.

# తెలంగాణ భగీరథుడు నవాజ్ జంగ్





శాతవాహనుల నుంచి నిజాం ప్రభువుల వరకు తెలంగాణ ప్రాంతాన్ని ఎంతోమంది పాలించారు. వీరి హయాంలో అనేకమంది ఇంజనీర్లు హైదరాబాద్ సంస్థానానికి సేవలు అందించారు. హైదరాబాద్ చారిత్రక కట్టడాలు నేటికీ చెక్కుచెదరకుండా ఉన్నాయంటే నాటి ఇంజనీరింగ్ నైపుణ్యం మనకు అర్థమవుతుంది. ఆనాటి ఇంజనీర్లలో అగ్రగణ్యుడు తెలంగాణ సర్ ఆర్థర్ కాటన్గా పిలవబడే నవాబ్ అలీ నవాజ్ జంగ్ బహదూర్. నవాబ్ అలీ నవాజ్ జంగ్ 1877 జూలై 11న హైదరాబాదులో జన్మించారు. అసలు పేరు మీర్ అహ్మద్ అలీ. అబిడ్స్లోని సెయింట్ జార్జ్ పాఠశాలలో హైస్కూలు విద్య అభ్యసించి, తర్వాత నిజాం కాలేజీ నుంచి పట్టభద్రుడయ్యారు. 1896లో ప్రభుత్వం ఇచ్చిన ఉపకార వేతనంతో ఇంగ్లాండులోని రాయల్ ఇండియన్ ఇంజనీరింగ్ కళాశాలలో సివిల్ ఇంజనీరింగ్ అభ్యసించారు. 1899లో హైదరాబాదు తిరిగి వచ్చి పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంట్లో అసిస్టెంట్ ఇంజనీరుగా చేరారు. అంచెలంచెలుగా ఎదిగి హైదరాబాదు సంస్థానానికి చీఫ్ ఇంజనీరుగా నియమితులయ్యారు. హైదరాబాద్ పట్టణ ప్రశస్తిని పెంచే కట్టడాలైన ఉస్మానియా ఆర్ట్స్ కళాశాల, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, అఫ్జల్గంజ్ లైబ్రరీ, యునాని హాస్పిటల్, జూబ్లీహాల్, నగరంలోని భూగర్భ డ్రైనేజీ వ్యవస్థ, ఫతేమైదాన్లోని మహబూబియా గ్రాండ్ స్టాండ్, మక్కామసీదు దగ్గర సదర్ నిజామీయా షఫాఖానా, మహబూబియా బాలికల పాఠశాల, నాందేడ్లోని సివిల్ హాస్పిటల్, ఢిల్లీలోని హైదరాబాద్ హౌస్, బోధన్లోని నిజాం షుగర్ ఫ్యాక్టరీ ఆయన నిర్మించినవే. నవాబ్ అలీ నవాజ్ జంగ్ నీటి పారుదల రంగంలోనూ ఎనలేని సేవలు అందించారు. నిజామాబాదులోని నిజాంసాగర్ జలాశయం, అలీ సాగర్ జలాశయంబీ ఖమ్మంలోని పాలేరు జలాశయం, 2.52 టీఎంసీల సామర్థ్యంగల వైరా జలాశయం ఆయన నిర్మించినవే. 1908 సెప్టెంబరు 28న హైదరాబాదులో మూసి నది వరదలు చేసిన నష్టం అంతా ఇంతా కాదు. నష్ట నివారణలో భాగంగా వరదలు సంభవించకుండా ప్రణాళిక సిద్ధం చేయవలసిందిగా అప్పటి నిజాం ప్రభువు మీర్ ఉస్మాన్ అలీ ఖాన్ మోక్షగుండం విశ్వేశ్వరయ్యని ఆహ్వానించారు. విశ్వేశ్వరయ్య, నవాజ్ జంగ్ల మేధోమథనం నుంచి పుట్టినవే ఉస్మాన్ సాగర్, హిమాయత్ సాగర్ జంట జలాశయాలు. గోదావరి, మంజీరా నదులపై బ్రిడ్జిలను నిర్మించి తెలంగాణలో నీటిపారుదల రంగానికి అభివృద్ధికి ఎంతో కృషి చేశారు నవాజ్ జంగ్. డిండి ప్రాజెక్టు, రాయనిపల్లి, సింగభూపాలెం, నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు, మహబూబ్నగర్లోని కోయిల్సాగర్, తుంగభద్ర ప్రాజెక్టులు జంగ్ అపార ప్రతిభకు నిదర్శనాలు. ఆదిలాబాద్ జిల్లా సోన్ గ్రామం వద్ద గోదావరి నదిపై రాతి వంతెన, నిజామాబాద్ జిల్లా బండపల్లి వద్ద మంజీరా నదిపై రాతి వంతెన, ఖమ్మం జిల్లా మున్నేరు నదిపై రాతి వంతెన, మహబూబ్నగర్లోని అనగండ దగ్గర కృష్ణానదిపై రాతి వంతెన, గుల్బర్గా జిల్లా యాద్గిర్ వద్ద భీమా నదిపై రాతి వంతెన, ఔరంగాబాద్లోని శాఘడ్ వద్ద ఆర్.సీ.సీ వంతెన, రాయ్?చూరులోని తుంగభద్ర నదిపై రాతి వంతెన... ఇలా ఎన్నో పటిష్టమైన నిర్మాణాలు జంగ్ నైపుణ్యానికి మచ్చుతునకలు. భారతదేశంలోనే అతి భారీ ప్రాజెక్టులైన భాక్రానంగల్, హిరాకుడ్, దామోదర్ వ్యాలీ ప్రాజెక్ట్, నాగార్జునసాగర్ ప్రాజెక్టులకు ప్రణాళికలు నిర్మించడంలో నవాజ్ జంగ్ కీలక పాత్ర వహించారు. జంగ్ చేపట్టిన ప్రాజెక్టులు, రోడ్లు, టెలిఫోన్ వ్యవస్థ విస్తరణలే తెలంగాణ ఆర్థిక వ్యవస్థకు మూలకారణం అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. ఇన్ని ఘనతలు సాధించిన నవాజ్ జంగ్కి సరైన గుర్తింపు లభించలేదన్నది చరిత్ర చెబుతున్న నిజం. ఆయన కలలుగన్న 28 లక్షల ఎకరాలకు సాగు నీరందించే గోదావరి లోయ బహుళార్థ సారక ప్రాజెక్టును నిర్మిచకుండానే 1949 డిసెంబర్ 6న తుది శ్వాస విడిచారు. మనిషి మేధస్సుకు శాస్త్రీయత తోడైతే మహాద్భుతాలు సృష్టించవచ్చని నిరూపించిన నవాజ్ జంగ్ దార్శనికత నేటితరం ఇంజనీర్లకు ఎల్లప్పుడూ స్ఫూర్తినిస్తుంది.

## ప్రపంచంలోనే గొప్పది మన భారత రాజ్యాంగం..:ముస్తాఫా శాసన సభ్యులు



గుంటూరు ప్రజాపాలన ప్రతినిధి: – మన దేశంలో వున్న అనేక కులాలు, మతాలు, అందరం ఇప్పటికీ క్షేమంగా వున్నామంటే అది భారతా జ్యాంగ గొప్పతనమని,అలాంట రాజ్యాంగాన్ని అందించిన అంబేద్కర్ గారు చిరస్మరణీయుడని ముస్తాఫా తెలియ చేసారు..మంగళవారం గుంటూరులో బాబాసాహెబ్ అంబేద్కర్ గారి 66 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళు లు అర్పించడం జరిగినది. .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ గారి ఆశయం తోనే ముఖ్యమంత్రి జగన్ మ్మెహన్ రెడ్డి పరిపాలిస్తున్నారని,,ఆ క్రమం లోనే పరిపాలనలో అనేక మార్పులు తీసుకు వచ్చి రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు ...శాసన సభ్యులు మద్దాళ గిరి మాట్లాడుతూ. .అంబేద్కర్ గారు చిన్నతనం నుంచీ అనేక రకాల వివక్షతకు గురి అయి,కష్టపడి చదివి,ప్రపంచంలో అనేక దేశాల రాజ్యాంగాలు చదివి , అపారమైన జ్ఞానాన్ని సంపాదించి మన దేశానికి గొప్ప రాజ్యాంగాన్ని అందించాలన తెలియచేసారు..ఈ కార్యక్రమంలో గుంటూరు నగర మేయర్ సాజీల,మిర్చియార్డు ఛైర్మన్ చంద్రగిరి యేసురత్నం,వై.యస్.ఆర్.సి.పి.గుంటూరు జిల్లా అధ్యక్షులు డొక్కా.మాణిక్యవరప్రసాద్.తదితరులు పాల్గొన్నారు. .

## అంబేద్కర్‌కు ఘన నివాళులు



ప్రజాపాలన న్యూస్ ఏర్పేడు ప్రతినిధి.ప్రపంచ మేధావి డాక్టర్.బి .ఆర్ . అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఏర్పేడు అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు పిల్లపాల్యం.వాసు గారు,గాలి.రవి,గురవామ్మ, మె రుం.చంద్ర, వెంకటేష్,బాలు,శంకరయ్య, ఎంపీటీసీ భరత్, అద్యక్షులు మాట్లాడుతూ కులం ,మతం,సామాజిక అసమానతను లేకుండా అందరికీ సమన్యాయం జరిగేలా చూడాలని ఆయన భారత రాజ్యాంగాన్ని రచిచారు కాబట్టే ఈ రోజు మనమందరం సమాజంలో స్వేచ్ఛగా తిరుగాగలుగుతున్నంఅని అన్నారు,సమాజంలో అభివృద్ధి ,మంచి నయం జరగాలంటే చదువు ముఖ్యం అని డాక్టర్. బి. ఆర్. అంబేద్కర్ గారిని గుర్తు చేశారు.కావున ఇకమీదట బీసీ, ఎస్సీ ,ఎస్టీ ,మైనార్టీలు అందరూ ఏకమై ఐక్యంగా ఉండాలని కోరుతూ,మాబెడ్కర్ గారికి పూ లమాలలువేసి ఘన నివాళులు అర్పించారు.

## మడిపల్లి పంచాయితీ వద్ద అంబేద్కర్ వర్ధంతి. నివాళులర్పించిన నిమ్మకాయల



అయినవిల్లి డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పి గన్నవరం నియోజవర్గం అయినవిల్లి మండలం మడిపల్లి గ్రామం పంచాయతీ వద్ద మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి స్థానిక సర్పంచ్ నిమ్మకాయల వెంకటలక్ష్మి సత్యనారాయణ. పూలమాలేసి ఘనంగా నిలవాలని అర్పించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి సభ్యులు పంపాని వాణి పెద్ద, ఉప సర్పంచ్ పినిపే బుజ్జి. పంచాయతీ పాలకవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్.పి. 4 వ స్థాయి సంఘ సమావేశంలో ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్ మోహన్ రావు



మచిలీపట్నం డిసెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి:మ చిలీపట్నంలోని చిలకలపూడి జిల్లా పరిషత్ (జడ్పీ) కార్యాలయంలో ఛైర్మన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ఏ ర్పాటుచేసిన జిల్లా పరిషత్ 4 వ స్థాయి సంఘాల స మావేశంలో భాగంగా విద్య మరియు వైద్యంపై ప్రత్యేక సమావేశంలో నందిగామ శాసనసభ్యులు డాక్టర్ మొండితోక జగన్ మోహన్ పాల్గొని సంబంధిత అం శాలపై చర్చించారుఈ సమావేశంలో జడ్పిటిసి స భ్యులు జడ్పీ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఇదేమి కర్మ మన బీసీలకు మండల బిసి సెల్ అధ్యక్షుడు రాయవరపు



గోకవరం ప్రజాపాలన ప్రతినిధి: తూర్పుగోదావరి జిల్లా మండల కేంద్రం గోకవరంలో టిడిపి పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయము ఆవరణలో బీసీలకు జరుగుతున్న అన్యాయంపై ఇదేం కర్మ మన బీసీలకు అనే కార్యక్రమం చేపట్టి, నిరసన వ్యక్తం చేసి స్థానిక తాసిల్దార్ కు మెమోరాండం అందజేశారు.ఈ సందర్భంగా గోకవరంలో మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాయవరపు, శ్రీనివాసరావు మీడియాతో .. మాట్లాడుతూ...రాష్ట్ర జనాభాలో 50 శాతం పైగా ఉన్న వెనుకబడిన తరగతుల(బీసీ)కు గత మూడున్నర సంవత్సరాల నుండి తీవ్రమైన అన్యాయం జరుగుతున్నది ఆవేదన వ్యక్తం చేశారు.చేతి వృత్తులు, కుల వృత్తులు చేసుకుంటూ జీవనం పొందే బీసీల అభివృద్ధి, పురోభివృద్ధి మరుగు అయిపోయిం దని బీసీలు హక్కుగా పొందాల్సిన సబ్ ప్లాన్ నిధుల నుండి.. స్థానిక సంస్థల్లో రిజర్వేషన్ల వరకు ప్రతి అంశంలో నిరాదరణకు, గురవుతున్నారని అన్నారు రాష్ట్ర ప్రభుత్వ చర్యల కారణంగా ఆర్థిక, సామాజిక, రాజకీయంగా అనేకానేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు తెలిపారు 56 కార్పొరేషన్లు ఏర్పాటు చేసినా ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదని ప్రభుత్వాన్ని విమర్శించారు పైగా కార్పొరేషన్, సబ్ ప్లాన్ నిధుల్ని మళ్లించి బీసీలకు అన్యాయం చేశారని మండిపడ్డారు విద్య, ఉ ద్యోగ, ఉపాధి రంగాల్లో బీసీలు తీవ్రమైన అసహనకు గురవుతున్నా రని తెలిపారుస్థానిక సంస్థల ఎన్నికల్లో రద్దు చేసిన 10 శాతం రిజర్వేషన్ల పునరుద్ధరణకు శాసనసభలో తీర్మానం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు అందుకు ఎంపీలు పార్లమెంటులో కేంద్రంపై ఒత్తిడి చేయాలని అన్నారు దారి మళ్లించిన బీసీ సబ్ ప్లాన్ నిధుల్ని బీసీల పురోభివృద్ధి కోసం తిరిగి ఇవ్వాలనిబీసీలు కోరుతున్నారని అన్నారు.ఆదరణ పథకాన్ని పునరుద్ధరించి. జనాభా ప్రకారం 56 బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి, ఖర్చు చేయాలి. షరతులు లేకుండా విద్య పథకాన్ని కొనసాగించి ప్రభుత్వ ఛాన్సులర్లలో 34 శాతం బీసీలకు ఇచ్చి చేనేతలకు పబ్సిడీ పథకాలు పునరుద్ధరించి కేంద్ర పథకాలకు రాష్ట్ర వాటా నిధులివ్వాలి అన్నారు మత్స్యకారు లకు సబ్సిడీపై వలలు, పడవల పంపిణీ పునరుద్ధరించి మచ్చ కారుల జీవన ఉపాధినీ కనిపించా లని కోరారు జీవో నెం.217ను వెంటనే రద్దు చెయ్యాలని ప్రభు త్వాన్ని డిమాండ్ చేశారు బీసీలకు చిన్న, మధ్యతరగతి పరిశ్రమల ఏర్పాటుకు అందించే రాయితీలను పునరుద్ధరించాలి. బీసీ స్టడీ సర్కిళ్లకు పూర్వ వైభవం కల్పించాలి బీసీ నేతలపై పెట్టిన అక్రమ కేసులను ఉపసంహరించుకుకోవాలని బీసీలు ముక్తకంఠంతో కోరుతున్నారని శ్రీనివాన్ తెలిపారు ఈ కార్యక్రమంలో మండలంలోని ఉ న్న టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

## బహుజన రాజ్యాధికారంతోనే బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయం నెరవేరుతుంది: పార్స్ రాష్ట్ర కార్యదర్శి పిల్లి.రాజు



ఫిరంగిపురం, ప్రజాపాలన ప్రతినిధి:–ఆధిపత్య వర్గాల పార్టీల కు అమ్ముడు పోయినంత కాలం మనకు బానిస బ్రతుకు తప్పదని, బుల్లెట్ కంటే బాలెట్ గొప్పదని,,దానిని ఉపయ్యెగించు కుని మన ఓటు మనకే వేసుకున మనమే పాలకులం కావాలని పార్స్ రాష్ట్రకార్యదర్శి పిల్లి.రాజు పిలు పు నిచ్చారు. .మంగళవారం ఉదయం గుంటూరు జిల్లా ఫిరంగిపురం మండలం లో బాబాసాహెబ్ గారి 66 వ వర్ధంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలతో నివాళులు అర్పించడం జరిగినది. ఈ సందర్భంగా మాట్లాడుతూ. .కారంచేడు ,చుండూరు లలో మారణహోమం సృష్టించ న వారి వద్దనే వుండి ,వారిని మన భుజాలు మీద మ్మెస్తూ వారి చేతనే పరిపాలించ బడుచున్నామని,,,ఇక నైన తెలుసుకుని ఆధిపత్య వర్గాల పార్టీల లో నుంచి బయటకు రావాలని,,బహుజనులు మైన మనం బలం వమతులమని,,మనమే పరిపాలకులుగా తయారు కావాలని పిలుపు నిచ్చారు. ...మనము కులాలుగా,మతాలుగా,సంఘాలుగా, పార్టీలుగా,వర్గాలు గా విడిపోయి ,మన కంటే అల్పసంఖ్యాకులైన వారికి మనమీద మనమే అధికారం ఇస్తున్నామని తెలియ చేసారు,,బాబాసాహెబ్ గారు తన కుటుంబాన్ని త్యాగం చేసి మనకు హక్కులు కల్పించి, మనకు పవిత్రమైన ఓటు అనే ఆయుధాన్ని ఇస్తే,మనం వాటి విలువలు తెలుసుకొన కుండా,మనువాద భావజాల పాలకుల వద్దే వుండి,మన జీవితాలను వారికి తాకట్టు పెట్టు కుంటున్నామని తెలియచేసారు, మనల్ని మనుషులు గా కాకుడా,ఓటు బాంకుగా చూస్తున్న వారికి ఓటు ద్వారా నే మన బుద్ధి చెప్పి బాబాసాహెబ్ అంబేద్కర్ గారు ఆశయమైన బహుజన రాజ్యాధికారం సాధించుకునే ఛైతన్యం మనలో రావాలని తెలియ చేసారు..

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో.. అంబేద్కర్ విగ్రహానికి పూలమాల

రాజుపాలెం ప్రజాపాలన: మండల కేంద్రమైన రాజుపాలెం గ్రామంలో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో మండల పరిషత్తు కార్యాలయ ఆవరణంలో ఉన్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఆ పార్టీ మండల అధ్యక్షులు తోట నరసయ్య పూలమాలలు వేసి ఘనంగా వర్ధంతి వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అధ్యక్షులు నరసయ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనాల కోసం మనమందరం కృషి చేయాలని పిలుపునిచ్చారు ఆయన నాడు ఎంతో కష్టపడి ఉన్నతమైనటువంటి చదువుకొని మన భారతదేశంలో ఉన్నటువంటి ప్రజలు మధ్యతరగతి దిగుతరగతి అన్ని వర్గాలకు చెందినటువంటి ప్రజల ఉద్దేశించి ఆనాడు రాసిన రాజ్యాంగం ఇప్పటికి కూడా అమలవుతుందంటే ఆయన మేధాశక్తిని మన అభినందించాల్సిందని చెప్పారు తొలుత పార్టీ కార్యాలయంలో అంబేద్కర్ చితపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు మన పార్టీ అధ్యక్షులు కొణిదెల పవన్ కళ్యాణ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగానికి ఆయన సిద్ధాంతాలకు ఆకర్షితులై ఎక్కడ సభ నిర్వహించిన ఆనాటి స్వతంత్ర సమరయోధులు రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు తలుచుకుంటారని గుర్తు చేశారు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు వచ్చి ఎంతోమంది నేడు జనసేన పార్టీలో చేరుతున్నారని చెప్పారు ఈ కార్యక్రమంలో జనసేన గ్రామ పార్టీ అధ్యక్షులు నారపెట్టి కోటేశ్వరరావు, మాజీ ఎంపీటీసీ రామణ వెంకటేశ్వర్లు, జనసేనపార్టీ నాయకులు గ్రంధి సదాశివరావు, చెవుల ఆంజనేయులు, పగడాల నరసింహారావు, జక్కా రాము, పెమ్మ.రమేష్, కొచ్చర్ల.అంజి, గార్ల శ్రీను తదితరులు ఉన్నారు.

## ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి




పల్నాడు జిల్లా నరసరావుపేట డిసెంబర్ 6. (ప్రజా పాలన ప్రతినిధి. )ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో బాబా సాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమం నరసరావుపేట ఎమ్మార్పీఎస్ గుండాల నగేష్ మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మంగళవారం అంబేద్కర్ విగ్రహానికి కి పూలమాలలతో ఎమ్మార్పీఎస్! ఎం ఎస్ పి , నాయకులు ఘనంగా నివాళులర్పించారు అర్పించారు . ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ మల్లవరపు బాబు మాదిగ , చిరు గూరి నాగరాజు మాదిగ మాట్లాడుతూ బాబా సాహెబ్ సమాజ స్ఫూర్తి ,అంబేద్కర్ అంటే రిజర్వేషన్లు కాదు, హక్కులు కల్పించిన మహనీయుడు అని అన్నారు.అంబేద్కర్ అంటే దళితుల నాయకుడు మాత్రమే కాదు విశ్వ నాయకుడు, అంబేద్కర్ అంటే అగ్రవర్ణాల ద్రోహి కాదు అని అన్నారు.అంబేద్కర్ అంటే ఒక ఉద్యమం. అన్ని రకాల అసమానతల పైన పోరాడిన సమరయోధుడు.అంబేద్కర్ అంటే ఒక విప్లవం. కర్ర పట్టకుండా రక్తం చిందకుండా ఎవరికీ హాని చేయకుండా ఉద్యమాన్ని నడిపిన విప్లవ వీరుడు.అంబేద్కర్ అంటే ఒక జ్ఞానం. ప్రశ్నించడాన్నే ఆయుధంగా చేసుకున్న జ్ఞాన యోదుడు అని అన్నారు. అంబేద్కర్ అంటే ఒక విశ్వ విజేత. తాను పుట్టిన దేశం అంటరానివాడని చీదరించుకున్నా, ప్రపంచ దేశాలు తన పుట్టిన రోజును గుర్తించే స్థాయికి ఎదిగిన విశ్వ విజేత.అంబేద్కర్ అంటే ఒక లీడర్.

బాబా సాహెబ్ స్ఫూర్తితో...

ప్రస్తుత సమకాలిక రాజకీయ, సామాజిక సమస్యలపై ప్రశ్నించే మన దైవం ఉద్యమాల పితామహుడు అని అన్నారు.ఉద్యమాలకు సరికొత్త నిర్వచనాన్ని అంటే నీల్ సలామ్, లాల్ సలామ్ కలిస్తే వెలుబడే శక్తినే మాదిగబిరిజర్వేషన్బిపోరాటబిసమితిబి" అనే స్థాయిలో ఉద్యమాన్ని సమాజంలో నిలబెట్టిన ఉద్యమస్ఫూర్తి, సమాజ దిక్సూచి అయిన "అభినవ మావో–అంబేద్కర్"గా పిలుచుకుంటున్న మన అన్న మందకృష్ణబిమాదిగ" అడుగు జాడల్లో నడుద్దాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో అద్దంకి బాబు మాదిగ ఉమ్మడి జిల్లా నాయకులు , రాధాకృష్ణ యాదవ్ బీసీ నాయకుడు , రొంపిచర్ల మండలం ఎం ఎస్ పి సీనియర్ నాయకులు తాలూరి దేవదానం మాదిగ , సంతమ్మ సొంతమావులూరు మండల నాయకులు సామ్సన్ మాదిగ , నందిగం సాగర్ మాదిగ , మల్లవరపు సైదులు మాదిగ, బూదాల జానీ మాదిగ , క్రాంతి మాదిగ , గంట ఆగస్టీన్ మాదిగ , గర్నెపూడి కోటేశ్వరరావు మాదిగ , జాను మాదిగ, కంభంపాటి రూబెన్ మాదిగ , దేవానంద్ మాదిగ , ముస్లిం మైనార్టీ సలీం, తదితరులు పాల్గొన్నారు.

## మహనీయుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ శాసన మండలి సభ్యులు మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధిభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సమా జానికి దిక్సూచిగా వ్యవహరించారని శాసనమండలి సభ్యులు డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ అన్నా రు మంగళవారం నాడు అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని ఏర్పాటుచేసిన కార్యక్రమానికి వి చ్చేసి గాంధీ సెంటర్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పిం చా రు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ చిన్ననాటి నుండి ఎంతో పోరాట పటి మ కలిగి పట్టుదలతో వ్యవహరించే వారిని ఆయన కృషి నేడు ప్రపంచ వ్యాప్తంగా కొనియాడారు ఆయన రాసిన రాజ్యాంగం నేడు భారతదేశానికే కాక ప్రపంచ దేశాల సైతం నీవేరపోయే విధంగా ఉన్నదని ప్రతి ఒ క్కరూ ఆ యొక్క మహాత్ముని అడుగుజాడల్లో నడవా లని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో స్నేహ క్లబ్ గౌరవాధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పెస రమల్లి శేఖర్ రావు రాష్ట్ర మేధావుల ఫోరం అధ్యక్షు లు డాక్టర్ ఘంటా విజయ్ కుమార్ విశ్రాంత ఈవో కో ఆప్షన్ నెంబర్ ఎం వై దాస్ విశ్రాంత ప్రధాన ఉపాధ్యా యులు ఎస్సీ ఎస్టీ ఉ ద్యోగ సంఘం నాయకులు డాక్టర్ పిల్లి జయరాజు న్యాయవాది సర్పంచ్ పెసరమల్లి సు రేష్ పెసర మల్లి స్టాలిన్ విశ్వనాథపల్లి కృపారావు ఒక టో వార్డు కౌన్సిలర్ పాకాల పాటి కిరణ్ చర్మకారుల సంక్షేమ సంఘం అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు

## డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.6. బాపట్ల మండలం .బాపట్ల టౌన్ లో మండల ఆఫీస్ పరిధిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమం బహుజన సమాజ్ పార్టీ బాపట్ల నియోజకవర్గ ఇన్చార్జి కొచ్చర వినయ్ రాజు అధ్యక్షులు జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా బహుజన సమాజ్ పార్టీ బాపట్ల జిల్లా అధ్యక్షులు కాగిత కోటేశ్వరరావు పాల్గొనడం జరిగింది. ఆయన అంబేద్కర్ యొక్క మహానిర్వాణం గురించి ఆయన ఈ దేశానికి చేసిన సేవ గురించి భారతీయులందరూ సౌభ్రాతృత్వంతో మెలగాలని అంబేద్కర్ చెప్పిన విధంగా అన్నదమ్ములుగా ఒక కుటుంబ సభ్యులుగా ఈ దేశ ప్రజలు ఉండాలని అంబేద్కర్ కోరుకున్న విధంగా ఈ దేశ ప్రజలు ఉత్తమ సమాజం వైపు అడుగులు వేయాలని తన ప్రసంగంలో తెలియపరిచినారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు గండికోట నాగరాజు . మహిళా విభాగం అధ్యక్షురాలు ఝాన్సీ . ప్రమీల . అన్నా మ ని దాసరి లక్ష్మీ సీనియర్ నాయకులు గడ్డం ఏలియా . గుదే రాజారావు గేర సురేష్ బాబు . మరియు వివిధ ప్రజా సంఘాల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.




# ఎయిర్టెల్ కంపెనీ రూ.లక్ష ఆర్థిక సాయం




ఎర్రం పాలెం: ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంకులో సభ్యునిగా ఉండి రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బండి హరిబాబు కుటుంబ సభ్యులకు సంస్థ నుంచి రూ. లక్ష ఆర్థిక సాయం అందజేశారు. అక్టోబర్ 17వ తేదీన రంపచోడవరం మండలం సీతపల్లి వాగు ప్రాంతంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో కాకినాడ జిల్లా గండేపల్లి మండలం ఎర్రం పాలెం గ్రామానికి చెందిన బండి హరిబాబు మృతి చెందాడు. అయితే మృతుడు హరిబాబు ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండడంతో ఎయిర్టెల్ బ్యాంక్ వారు అందించే బీమా సొమ్మును ఎయిర్టెల్ సంస్థ నామిని అకౌంట్ కు జమ చేసింది. దీనిలో భాగంగా మంగళవారం మృతుడు హరిబాబు కుటుంబాన్ని ఎయిర్టెల్ సంస్థ జోనల్ సేల్స్ మేనేజర్ వై.యశ్వంత్ రాజ్, పెద్దాపురం టెర్రిటరీ సేల్స్ మేనేజర్ తాళ్లూరి సాల్మన్, పెద్దాపురం ఎయిర్టెల్ రూరల్ డిస్ట్రిబ్యూటర్ పిరాట్ల సతీష్ కుమార్ లు, జగ్గంపేట ఎయిర్టెల్ డిస్ట్రిబ్యూటర్ మాతంశెట్టి గోపాల్ సందర్శించారు. ఈ సందర్భంగా మృతుడు హరిబాబు తండ్రి కృష్ణకు రూ. లక్ష రూపాయలు చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా ఎయిర్టెల్ సంస్థ కాకినాడ జిల్లా జోనల్ సేల్స్ మేనేజర్ వై యశ్వంత్ రాజ్ మాట్లాడుతూ ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ కలిగి ఉండటం ప్రతి ఒక్కయికి ఉపయోగకరం అన్నారు. ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ ఖాతాదారులకు సంస్థ భరోసాగా నిలుస్తుందన్నారు. ఈ ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ అకౌంట్ ప్రారంభంలో 100 రూపాయలు చెల్లించి ఎయిర్టెల్ అకౌంట్ తీసుకోవడం వల్ల ప్రమాదవశాస్తూ అకౌంట్ దారుడు మరణించినట్ల యితే అతని నామినీకి రూ.లక్ష రూపాయలు అందజేయడం జరుగుతుందన్నారు. దీనిలో భాగంగానే ఈరోజు ఎర్రంపాలెంలో హరిబాబు తండ్రికి ఎయిర్టెల్ పేమెంట్ బ్యాంక్ ద్వారా రూ.లక్ష నగదు చెక్కు రూపంలో అందజేయడం జరిగిందన్నారు. మార్కెట్లో ఏ బ్యాంకు కల్పించని విధంగా ఖాతాదారునికి ఎయిర్టెల్ డిజిటల్ బ్యాంక్ అకౌంట్ ఇన్సూరెన్స్ అందజేస్తుందన్నారు. అనంతరం బాధితులు తండ్రి కృష్ణ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో తమ కుమారుడు మరణించడం జరిగిందని అయితే మాకు ఏ విధమైన ఇన్సూరెన్స్ లో లేకపోవడంతో సాయం అందలేదన్నారు. కేవలం ఎయిర్టెల్ బ్యాంక్ అకౌంట్ ద్వారా లక్ష రూపాయలు ఇన్సూరెన్స్ మా కుటుంబా నికి అందించినందుకు సంస్థ యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.

## రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్: కలెక్టర్ హిమాన్సు శుక్లా



అమలాపురం డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.:భారత స్వాతంత్ర్య సమరయోధుడు రాజ్యాంగ నిర్మాత దళిత బలహీన వర్గాల ఆశాజ్యోతి బడుగు వర్గాల వికాసానికి పాటుపడిన మహనీ యుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్సు శుక్లా పేర్కొన్నారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతిని పురస్కరించుకొని ఆయన చిత్రప టానికి పూలమాలలు అలంకరించి పుష్ప గుచ్చాలతో ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయ న మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పి బాబాసాహెబ్ బి.ఆర్.అంబేద్కర్ గారు భారతీయ సమాజాన్ని కూలంకషంగా అధ్యయనం చేసీ సామాజికంగా అట్టడుగున ఉన్న వర్గాలను చట్టసభల వైపు నడిపించాలని. ప్రజాస్వామ్య వ్యవస్థలో వారిని భాగస్వాములను చేయాలని సంకల్పించారన్నారు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగా వెనుకబడిన అట్టడుగు వర్గాలకు అభివృద్ధి ఫలాలు చేరాలని తపించే వారన్నారు. భారత రాజ్యాంగం ద్వారా మనకు, మనదేశానికి దిశ దిశ నిర్ధేశాలు చేసిన డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ మహనీయుడన్నారు . దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా ఆయన కొనియా డారు. అంబేద్కర్ చూపిన మార్గం ఆచరణీయమని, ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ధ్యానచంద్ర, డిఆర్ఓ సిహెచ్ సత్తిబాబు, జిల్లా పౌరసరఫరాల అధికారి ఏ పాపారావు, కలెక్టరేట్ పరిపాలన అధికారి విశ్వేశ్వరరావు, సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకై అలుపెరగని కృషిచేస్తాం: రమేష్ కుమార్



రొంపిచర్ల ప్రజాపాలన ప్రతినిధి(డిసెంబర్ 6): పల్నాడు జిల్లా రొంపిచర్ల మండలం:ప్రపంచ మేధావి,నవ భారత రాజ్యాంగ నిర్మాత డా?బి.ఆర్.అంబేద్కర్ 66వ వర్ధంతిని దళిత బహుజనుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో నల్లగార్లపాడు అంబేద్కర్ నగర్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డీబీహెచ్ పీయస్ రాష్ట్ర అధ్యక్షులు డా?గోదా రమేష్ కుమార్ డా?బి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. డీబీహెచ్ పీయస్ ఆధ్వర్యంలో మర్రిచెట్టుపాలెంలో గల అంబేద్కర్ విగ్రహం వద్ద రెడ్డిపాలెం గ్రామ సర్పంచ్ బత్తుల నాగమ్మ అంజయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ 66వ వర్ధంతి సంధర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం డీబీహెచ్ పీయస్ రాష్ట్ర ఉద్యోగుల సంఘం అధ్యక్షులు పుల్లగూర సురేష్ ఆధ్వర్యంలో రొంపిచర్లలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం అంబేద్కర్ దేశానికి అందించిన సేవలను సురేష్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కె.రాజేష్,కె.ఏసుబాబు, జి.వజ్రబాబు,జి.సందీప్కు మార్,యన్.సాగర్,కె.శ్యామ్,థామస్, క్రిష్టయ్య,ఏసోబు ,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## మాత రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ వర్ధంతి

ముమ్మిడివరం డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.:డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ముమ్మిడివరం నియోజకవర్గం అనతవరం మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి మాత రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ 66 వర్ధంతిని పరిష్కరించుకొని ఆయనకు పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా రమాబాయి అంబేద్కర్ మహిళా సంఘం అధ్యక్షురాలు పుణ్యమంతుల రజిని మాట్లాడుతూ... మొట్టమొదటగా మహిళలను గుర్తించింది బాబాసాహెబ్ అంబేద్కర్ అని, అనాది కాలం నుంచి మహిళలను ఈ సమాజం తక్కువగా చూస్తూ ఇంటిదగ్గర వంటకే పరిమితం. అనే ధోరణిను ఆయన వ్యతిరేకించి భారత రాజ్యాంగం ద్వారా మహిళలకు హక్కులను కల్పించిన మహనీయుడు మహనేత అంబేద్కర్ అని ఈ సందర్భంగా అంబేద్కర్ ను తలంచుకుని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి భీర ప్రమీల, జంగా తనుజా, జంగా జ్యోతి, కటికిదల రమణ, ఈతకోట గౌరి మరియు గ్రామ పెద్దలు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.



## అర్హతే ప్రామాణికం-వివక్షతల్లేని సంక్షేమం: అంబటి రాంబాబు



సత్తెనపల్లి : ప్రజాపాలన :అర్హతే ప్రామాణికంగా , వివక్షతల్లేని పారదర్శక సంక్షేమాన్ని అందిస్తున్నామని రాష్ట్ర జల వనరుల శాఖా మాత్యులు అంబటి రాంబాబు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఎన్జీవో హెూం ప్రాంతంలో 7 వ సచివాలయం పరిధిలో జరిగిన గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిపై ప్రజల్లో ఏమాత్రం ఆదరణ తగ్గలేదన్నారు. నవరత్నాల ద్వారా రూ. 5.40కోట్ల సంక్షేమ సాయం అందింది. వీటిలో సంక్షేమ పథకాలనకు రూ.5.10 కోట్లు, అభివృద్ధి పనులకు రూ.29.30లక్షలు మంజూరయ్యాయని వివరించారు. ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలు ఇంటింటికి తిరిగి అందించారు.

**రూ.5.10 కోట్ల సంక్షేమ సాయం**

రైతు భరోసా ద్వారా 120మందికి రూ.38.21లక్షలు, అమ్మఒడి ద్వారా 225 మందికి రూ. 55.49 లక్షలు, వైఎస్ఆర్ చేయూత ద్వారా 126మందికి రూ. 39.56లక్షలు,జగనన్న తోడు ద్వారా 23 మందికి రూ. 2.3లక్షలు, వైఎస్ఆర్ ఆసరా ద్వారా 378 మందికి రూ.52.58 లక్షలు, డ్వాక్రా సున్నా వడ్డీ రుణాల ద్వారా 439 మందికి రూ.12.82 లక్షలు,కాపు నేస్తం ద్వారా 3 మందికి రూ.75 వేలు,వాహన మిత్ర ద్వారా 3 మందికి రూ.60వేలు,విద్యా దీవెన ద్వారా 188మందికి రూ.57.09 లక్షలు, వసతి దీవెన ద్వారా 132 మందికి రూ.14.95 లక్షలు, వైఎస్ఆర్ పెన్షన్ కానుక ద్వారా 300మందికి 2.42 కోట్లు, సంక్షేమ సాయం,వైఎస్ఆర్ ఈబీసీ ద్వారా 23 మందికి 3.45 లక్షలు,జగనన్నచేదోడు ద్వారా 16 మందికి 2.5లక్షలు,రైతులకు ఇన్పుట్ సబ్సిడీ ద్వారా 2 మెంబెర్స్ కి రూ. 3.10వేలు ,వైఎస్ఆర్ ఆరోగ్య ఆసరా ద్వారా 16 మందికి 1.43 లక్షలు, డాక్టర్ వైఎస్ఆర్ ఆరోగ్య శ్రీ ద్వారా 32 మందికి 13.23 లక్షలు, వైఎస్ఆర్ భీమా ద్వారా 5 మందికి 12.05లక్షలు, వైఎస్ఆర్ సున్నా వడ్డీ పంట రుణాలు(రైతులకు) 16 మందికి రూ.85.2వేలు పాస్టర్ లకు గౌరవ వేతనం ద్వారా రూ 5.0వేలు అందాయని అంబటి వివరించారు.

## హెూంగార్డుల ఆత్మగౌరవాన్ని పెంచింది వైఎస్ జగన్మో హన్ రెడ్డి మాత్రమే: ప్రభుత్వవిప్ సామినేని ఉదయ భాను




జగ్గయ్యపేట డిసెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: పట్ట ణంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు హెూంగార్డు 6 0 వ ఆవిర్భావ దినోత్సవన్నిఘనంగానిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్ర భుత్వవిప్ జగ్గయ్యపేట నియోజకవర్గ శాసనసభ స భ్యులు సామినేని ఉదయభాను పాల్గొని,హెూంగార్డుల ఏర్పాటుచేసిన కేక్ కట్ చేసి వారికి శుభాకాంక్షలు తె లిపి,వారి వితరణతో ఏర్పాటుచేసిన 100 మంది ని రుపేద వృద్ధులకు దుప్పట్లను పంపిణీ చేశారు. ఈ సం దర్భంగా ఉదయభాను మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెం టనే హెూంగార్డులుగా పనిచేస్తున్న వారి జీతాలను 18 వేల నుంచి 21 వేల రూపాయలు వరకు పెంచి వారి ఆర్థిక పురోగతికి కృషి చేశారని తెలిపారు,రాష్ట్ర ప్ర భుత్వం హెూంగార్డుల సంక్షేమానికి కృషి చేస్తుందని తె లిపారు, వారి జీవన విధానాన్ని మెరుగుపరిచేందుకు పోలీస్ శాఖలో సివిల్ కానిస్టేబుల్ ఉద్యోగాలలో 15% మరియు ఎపి ఎస్పీ పోలీస్ శాఖలో 20% రిజర్వేషన్లు కల్పించారు అని తెలిపారు,అలాగే ప్రమాదాలకు గు రైన వారికి ఐదు లక్షల రూపాయలు,మృతి చెందిన వారికి పది లక్షల రూపాయలు బీమా సౌకర్యాన్ని క ల్పించాలని తెలిపారుఈ కార్యక్రమం అడపా నాగ మురళి అధ్యక్షతన జరిగినది ఈ కార్యక్రమంలో కేడీ సీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,పట్టణ అధ్యక్షులు ఆ కుల శ్రీకాంత్ (బాజీ), పట్టణ సబ్ ఇన్స్పెక్టర్ బీవీ రా మరావు,చిలకల్లు సబ్ ఇన్స్పెక్టర్ చినబాబు, హెూంగా ర్డు లు తదితరులు పాల్గొన్నారు.

## ఉమెన్స్ కబడ్డీ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్సీ మొండితోక అరుణ్ కుమార్



నందిగామ డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి పట్టణంలోని కె.వి.ఆర్ కళాశాలలో ఏర్పాటు చేసిన కృష్ణా యూనివర్సిటీ స్థాయి అంతర్ కళాశాలల ఉమెన్స్ క బడ్డీ పోటీలను శాసనమండలి సభ్యులు డాక్టర్ మొం డితోక అరుణ్ కుమార్ మంగళవారం ప్రారంభిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు విద్యార్థులకు మానసిక వికాసాన్ని కలిగిస్తాయని , విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణిం చా లని తద్వారా పలు అవకాశాలనుఅందిపు చ్చుకోవ చ్చుని తెలిపారు , గ్రామీణ ప్రాంతాల్లో పేద క్రీడాకారుల అభివృద్ధికి ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి కృషి చేస్తున్నారని , ఇటువంటి క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వారు ఉన్నత స్థాయికి చేరుకుంటారని చె ప్పారు , అనంతరం కె.వి.ఆర్ కళాశాలలో విద్యను అ భ్యసించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి వి ద్యా ర్థులు బస్సులో రావడం , ప్రయాణానికి బస్సు పాస్ ల నిమిత్తం ప్రతినెల డబ్బులు చెల్లించాల్సి రావడం తో భారంగా ఉందని విద్యార్థులు ఎమ్మెల్సీ అరుణ్ కు మార్ దృష్టికి తీసుకురాగా , వెంటనే స్పందించిన ఆ యన కె.వి.ఆర్ కళాశాలలో విద్యను అభ్యసించడా నికి చుట్టుపక్కల గ్రామాల నుండి వస్తున్న సుమారు 300 మంది విద్యార్థులకు సంవత్సర కాలం పాటు అయ్యే బస్ పాసుల ఖర్చును సుమారు రూ.3 లక్షల తన సొంత నిధులతో చెల్లిస్తానని హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో కెవిఆర్ కళాశాల ప్రిన్సిపల్ రాయప్ప పిటి వాసిరెడ్డి నాగేశ్వ రరావు , అధ్యాపకులు వాసుదే వరావు , స్థానిక వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



భీమిలి ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 6 :విశాఖ జిల్లా భీమిలి నియోజకవర్గం ఆనందపురం మండలం లో పెద్దిపాలెం గ్రామం లో తే:- 6-12- 2022 , ఉ దయం 9-30 ని"లకుభారతదేశ రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, సర్పంచ్,బావి శెట్టి భారతమ్మ, ప్రభుత్వ న్యాయవాది మరుపల్లి చిన్నయ్య పాత్రుడు ఆధ్వర్యం లో పెద్ది పాలెం గ్రామం లో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రపంచ మేధావి ప్రపంచ గర్వించగల వ్యక్తి అని మాట్లాడారు. ఈ సందర్భంగా శ్రీ శుభ బలరాం చారిటబుల్ సేవా ట్రస్ట్ పి.వి.వి. ప్రసాదరావు పట్నాయక్ ఆధ్వర్యంలో,ఓం సుఖీభవ మందుల షాపు ఆర్థిక సాయంతో కోరాడ ఆదినారాయణ,మజ్జి సూరి బాబు,ఆధ్వర్యంలో సుమారు 50,000 విలువైన మందులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.శివ కుమార్,జిల్లా మత్స్యకారుల అధ్యక్షులు వాసుపల్లి శ్రీ హరి,గ్రామ పెద్దలు కూరాకుల వెంకటేశ్,బిజెపి జిల్లా మహిళా మోర్చ ఉపాధ్యక్షురాలు యేలూరి ధర్మవతి, దళిత నేత లావేటి జగన్నాధ రావు, తగరపువలస బిజెపి మండల అధ్యక్షురాలు శీరపు రామ లక్ష్మి, గ్రామ పెద్దలు గుండు యల్లారావు,మరుపల్లి సాయి, వార్డ్ మెంబర్ ఉప్పాడ కొండమ్మ బిజెపి నాయకులు పి.సాయి రమేష్,గంద్రెటి వెంకట్రావు ఉప్పాడ బంగార రాజు,నిమ్మకాయల అప్పల రాజు,తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయాల స్ఫూర్తితో జగనన్న పాలన: ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను



జగ్గయ్యపేట డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు వైయస్సా ర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నాడు ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని ఆనంద సాయి ఆలయం దగ్గర ఉన్న అంబేద్కర్ విగ్ర హం మరియు రైతు బజార్ నందు ఉన్న అంబేద్కర్ విగ్రహానికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వవిప్ జగ్గయ్య పేట నియోజకవర్గ శాసనసభ సభ్యులు సామినేని ఉ దయభాను పూలమాలవేసి నివాళులర్పించారుఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భారతదేశం గర్వించదగ్గ గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని కొనియాడారు,అంబేద్కర్ ఆశయాలను అక్షరా ల నిజం చేస్తూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అణ గారిన వర్గాల అభ్యున్నతి కోసం పాటుపడుతు న్నార ని,ఆ దిశలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ కులాల సామా జిక న్యాయం కోసం వారి ఆర్థిక స్వలంబన కోసం అ లుపెరుగని పోరాటం చేస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ చైర్మన్ తన్నీరు నాగేశ్వర రావు,మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్,,కాశీ కిషోర్,పూసల పుల్లారావు,కాటగాని నరసింహారా వు ,కోఆప్షన్ సభ్యులు ఖాదర్ బాబు, తదితర నాయకులు పాల్గొన్నారు

## డా"బి.ఆర్.అంబేద్కర్ కి ఘన నివాళులర్పించిన తంగిరాల సౌమ్య



నందిగామ డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి పట్టణం భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అం బేద్కర్ వర్ధంతి సందర్భంగా పట్టణ తెదేపా కౌన్సిల ర్లు మరియు తెదేపా నేతలతో కలిసి మంగళవారం నాడు నందిగామ పట్టణ గాంధీ సెంటర్ నందు ఆయ న విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన మా జీ శాసనసభ్యురాల తంగిరాల సౌమ్య మాట్లాడుతూ. భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకుని గా, సంఘసంస్కర్తగా ,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాం చిన మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. భారతదేశానికి ఎనలేని సేవలందించారని అంబేద్కర్ గారిఆశయాలకు, ఆలోచనలకు అనుగుణంగాపని చే యడమే ఆయనకు మనము ఇచ్చే ఘన నివాళు ల న్నారుసమాజంలోని పేద, బడుగు ,బలహీన వర్గాల మరియు వెనుకబడిన, పీడిత ప్రజల జీవితాల్లో వె లుగులు నింపడమే ధ్యేయంగా డా"బిఆర్.అంబేద్కర్ రాజ్యాంగాన్ని రూపొందించారు.

## పి గన్నవరంలో అంబేద్కర్ వర్ధంతి



పి. గన్నవరం డిసెంబర్06 ప్రజాపాలన ప్రతినిధి.:పి గన్నవరం నియోజకవర్గం పి గన్నవరం మెయిన్ సెంటర్లో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి స్థానిక ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు, జిల్లా పరిషత్ చైర్మన్ విప్పర్తి వేణుగోపాలరావు లు మంగళవారం పూలమాలేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంలో ఎమ్మెల్యే చైర్మన్ లమాట్లాడుతూ... భారత రాజ్యాంగ నిర్మాత , రూపకర్త,మరియు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన మహనేత అని వారు ఇరువురు డా.బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## డాక్టర్ కే.శంకర్రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి



అమలాపురం డిసెంబర్ ప్రజాపాలన ప్రతినిధి :డిసెంబర్ 6" భారతరత్న" నవ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వారి 66వ వర్ధంతి పురస్కరించుకొని, అమలాపురం నియోజకవర్గం అమలాపురం ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ నందు మంగళవారం హాస్పిటల్ సూపర్డెంట్ డాక్టర్ కే శంకర్రావు ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి ఘన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా డి సి హెచ్ డాక్టర్ పద్మశ్రీ, ఏడీఎంహెచ్ఓ భరత్ లక్ష్మి, నర్సింగ్ సూపర్డెంట్ వెంకట్ లక్ష్మి , ఎడ్ నర్సెస్ సుబ్బయ్యమ్మ , వెంకటలక్ష్మి , హారతి యూత్ సభ్యులు బత్తుల ప్రకాష్ ,ఉండ్రాజవరపు బాలకృష్ణ ,ఐతాబత్తుల జితేంద్ర, ముదుదుడ్డి శ్రీనుబాబు, బొంతు హరికృష్ణ ,మంగం సూర్య భగవాన్, జల్లి దుర్గాప్రసాద్, తాతాజీ, శ్రీనివాస్, కాశి , సురేష్ గార్లు అంబేద్కర్ గారికి ఘన నివాళి అర్పించిన వారిలో ఉన్నారు.

## ఘనంగా కొత్తపేటలో అంబేద్కర్ వర్ధంతి



కొత్తపేట డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం కొత్తపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బండారు సత్యానందరావు గారు స్థానిక బస్టాండ్ వద్ద వున్న అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా సత్యానందరావు గారు మాట్లాడుతూ అంబేద్కర్ గారి పోరాట స్పూర్తిని ఆదర్శంగా తీసుకుని ప్రస్తుతం సమాజంలో జరుగుతున్న అరాచకాలపై పోరాటం చేయాలని కోరారు.మన బ్రతుకులు మార్చడానికి ఆయన చేసిన కృషిని,కష్టాన్ని మనకు అందించారో ఆ ఆశయాలను నెరవేర్చడమే అంబేద్కర్ గారికి మనం ఇచ్చే నిజమైన నివాళి అన్నారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ కొందరు వాడు కాదు అందరివాడు: సర్పంచ్ లిల్లీ మంగేష్కర్ సునీల్



అయినవిల్లి డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.పి గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం విలస రాయిగుంట చెరువు ఇరువు గ్రామాల సర్పంచ్ కుసుమ లిల్లీ మంగేష్కర్ సునీల్ ఆధ్వర్యంలో మంగళవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా కుసుమ వారి గ్రామం వద్ద ఉన్న నిలువెత్తు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల లేసి ఆయనకు ఘనంగా నివాళు లర్పించారు. తదుపరి సర్పంచ్ లిల్లీ మంగేష్కర్ సునీల్ మాట్లాడుతూ... డాక్టర్ భీమారావు అంబేద్కర్ కొందరు వాడు కాదు అందరివాడని, సమాజంలో అన్ని వర్గాలు ప్రజల మనోభావాలను గుర్తించిన వేకేక వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని ఆయన వర్ధంతి సందర్భంగా ఆమె మాట్లాడారు. కుసుమ సునీల్ కుమార్, విజయ్ కుమార్ వాలంటీర్ సత్యనారాయ , మరియు కాలేజీ విద్యార్థులు పాల్గొన్నారు.

## సామాజిక విప్లవ చైతన్య మూర్తి డా.అంబెడ్కర్: పంతగడ రాంప్రసాద్




కాకినాడ డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి. సామాజిక విప్లవ చైతన్య మూర్తి,అసమానతల భారతీయ సమాజాన్ని సంస్కరించి ప్రపంచంలో సగర్వ%శీ%గా నిలబడేలా చేసిన గొప్ప సంఘ సంస్కర్త డా.అంబెడ్కర్ అని బాబాసాహెబ్ సంక్షేమ సంఘం రాయుడుపాలెం కాకినాడ అధ్యక్షులు పంతగడ రాంప్రసాద్ పేర్కొన్నారు. మానవతామూర్తి రాజ్యాంగ నిర్మాత డా.అంబెడ్కర్ వారి 66వ వర్ధంతి సందర్బంగా ఈరోజు మంగళవారం కాకినాడ రూరల్ రాయుడుపాలెం సచివాలయం వద్దగల వారి శిలావిగ్రహానికి పూలమాలలు వేసి పురజనులు సంఘ సభ్యులు బుద్ధవందన పంచశీల ఆచరణతో ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అక్కడ కు విచ్చిన వక్తలు మాట్లాడుతూ.. అంబెడ్కర్ ఈ దేశానికి సేసిన సేవలను కొనియాడారు అంబెడ్కర్ అంటే రాజ్యాంగం రిజెర్వేషన్లకు పరిమితం చేస్తున్నారని కానీ ఆయన స్త్రీలకు ఉద్యోగ కార్మిక కర్షకులు రిజర్వుబ్యాంకు స్థాపన వ్యవసాయం భారీ పరిశ్రమలు ప్రాజెక్టులు వారిచ్చిన స్ఫూర్తేనని వారి ఆశయాలకు అందరూ అంకితమవ్వాలని రాజ్యాంగం అమలు జరగడంలేదని పేర్కొన్నారు సమావేశంలో బొజ్జా అశోక్,హరిప్రసాద్ బీ.నాగేంద్ర డీ.వాడపల్లి బీ.కిషోర్ పెద్దిరాజు, రమేష్ ,శ్రీహరి ప్రసాద్, రిటైర్డ్ ఆసిస్టెంట్ కామాండెంట్ జయప్రసాద్ ఎస్వీఅబ్బాయి చంద్రరావు, సుబ్బారావు, బడుగుబ్రదర్స్ రాఘవులు, మరియు పురప్రజలు కార్యవర్గ సంఘ సభ్యులు పాల్గొని నివాళులు అర్పించారు.

## స్టాపర్‌తో రోడ్డు ప్రమాదాల నివారణ



నూజివీడు డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి:స్టాపర్స్ ఏర్పాటుతో ప్రమాదాల నియంత్రణకు పటిష్టమైన ప్రణాళిక చర్యలు చేపట్టినట్లేనని డిఎస్పి అశోక్ కుమార్ గౌడ్ స్పష్టం చేశారు. నూజివీడు మండలం తుక్కులూరు గ్రామంలో రోడ్డు ప్రమాద నివారణ కోసం దాతల సహకారంతో ఏర్పాటు చేసిన స్టాపర్స్ ను ఆయన మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్పీ అశోక్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ స్టేట్ హైవే లో 35 కిలోమీటర్ల లో 13 జంక్షన్ లను గుర్తించి ప్రమాదాలు జరగకుండా ముందు జాగ్రత్త చర్యల్లో భాగంగా స్టాపర్స్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకోసం చందనా బ్రదర్స్ సమస్త వారు పది బోర్డులు, ఏవోవి వారు 100 డ్రమ్ములు వితరణగా అందించినట్లు తెలియజేశారు. ఈ స్టాపర్స్ ఏర్పాటు ద్వారా వాహనాల మితిమీరిన వేగాన్ని నియంత్రించి, తద్వారా రోడ్డు ప్రమాదాలను అరికట్టగలుగుతామని వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆర్ అంకబాబు, రూరల్ ఎస్సై తలారి రామకృష్ణ, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## అందరికీ ఆరాధ్యుడు అంబేడ్కర్



రాజమహేంద్రవరం: ప్రజా పాలన ప్రతినిధి: అందరికీ ఆరాధ్యుడు, నిత్య స్మరణీయుడు డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అని బీసీ జేఏసీ ఛైర్మన్ మార్గాని నాగేశ్వరరావు నివాళులర్పించారు. నగరంలోని వీఎల్ పురం మార్గాని ఎస్టేట్స్ ప్రాంగణంలో గల ఎంపీ కార్యాలయంలో మంగళవారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ 66వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. అంబేడ్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా మార్గాని నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ దేశంలో అన్ని వర్గాల వారూ ఉదయాన్నే లేచి తమ తల్లిదండ్రులు, దేవతలకు ఏ విధంగా నమస్కారం చేస్తారో అదే మాదిరిగా అంబేడ్కర్ ను స్మరించి నమస్కారం చేసుకుని దైనందిన జీవితాన్ని ప్రారంభించాలని, అంతటి మహోన్నతుడని కొనియాడారు. బుద్ధుడు, సోక్రటీస్, కారల్ మార్క్స్ తత్వాలను పుణికిపుచ్చుకుని అంబేడ్కర్ రాజ్యాంగాన్ని రూపొందించాడన్నారు. పూలే రచించిన పుస్తకాలను సమగ్రంగా అధ్యయనం చేసి, ఆయన భావజాలంతో సువిశాల భారత దేశానికి ఒక రక్షణ కవచం వంటి రాజ్యాంగాన్ని అంబేడ్కర్ అందజేశారన్నారు. 1947-48 ప్రాంతాలలో మన దేశ జనాభా 45 కోట్లే..కానీ ప్రస్తుతం 145 కోట్ల జనాభాను దృష్టిలో పెట్టుకుని దేశంలోని అన్ని వర్గాల వారు సంఘటితంగా, ప్రశాంతంగా జీవించేలా అంబేడ్కర్ మహనీయుడు రాజ్యాంగాన్ని లిఖించారన్నారు. పూలే, అంబేడ్కర్ భావజాలంతోనే ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల వారికీ రాజ్యాంగ ఫలాలు అందాలనే లక్ష్యంతో నవరత్నాలు పథకాలను అందిస్తున్నారని చెప్పారు. అంబేడ్కర్, పూలే ఆశయ సాధనకు కృషిచేస్తున్న సీఎం జగన్ కు ఈ సందర్భంగా మార్గాని నాగేశ్వరరావు ధన్యవాదాలు తెలిపారు. రాజమండ్రి గోదావరి గట్టున పూలే విగ్రహానికి ఎదురుగా ఖాళీ స్థలాన్ని పూలే అంబేడ్కర్ కమ్యూనిటీ భవన నిర్మాణానికి నగర పాలక సంస్థ కేటాయించిందని, అక్కడ పేద విద్యార్థులు పోటీ పరీక్షలకు తర్ఫీదు పొందేందుకు ఒక స్టడీ సర్కిల్ ను కూడా నిర్మించబోతున్నట్టు మార్గాని నాగేశ్వరరావు తెలిపారు. నగర పార్టీ అధ్యక్షుడు అడపా శ్రీహరి మాట్లాడుతూ ప్రతీ మతానికి ఒక పవిత్ర గ్రంథం ఉంటుందని, కానీ యావత్ భారతీయులకు రాజ్యాంగం చాలా పవిత్రమైందని, అంతటి ఉత్కృష్టమైన గ్రంథాన్ని డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ఈ దేశ ప్రజలకు అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నేతలు మజ్జి అప్పారావు, అన్నపూర్ణ రాజు, కాటం రజనీకాంత్, ఆరీఫ్, బూరాడ భవానీ శంకర్, నిరీక్షణ జేమ్స్, డాక్టర్ అనసూరి పద్మలత, సుందర్ సింగ్, దాసి వెంకటరావు, మార్తి నాగేశ్వరరావు, చొక్కాకుల శ్రీను, రామాంజనేయులు, చీరా రాజు, కడలి వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొని అంబేడ్కర్ కు నివాళులర్పించారు.

## మొగళ్లమూరు గ్రామంలో ఎంపీ అనురాధ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతి



అల్లవరం డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా , అమలాపురం పార్లమెంట్ సభ్యురాలు చింత అనురాధ ఆధ్వర్యంలో ఈరోజు మంగళవారం అల్లవరం మండలం మొగళ్లమూరు గ్రామంలో అంబేద్కర్ 66 వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ 66వ వర్ధంతి పురస్కరించుకొని నివాళులర్పించిన మాల మహానాడు కమిటీ



ప్రజాపాలనా ప్రతినిధి డిసెంబర్ 06, రొంపిచర్ల మండలం నల్ల గార్లపాడు గ్రామంలో అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసిన మాల మహానాడు కమిటీ మరియు స్కూల్ యాజమాన్యం ఉపాధ్యాయురాలు వారి ఆధ్వర్యంలో ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఎంపీపీ ప్రధానోపాధ్యారాలు శ్రీ నాగవర్ధిని గారు మాట్లాడుతూ ఈ దేశ ప్రజల కోసం ఆయన పడిన కష్టం మరువలేనిదని ఎన్నో కష్టనష్టాలు ఎదుర్కొని భారత రాజ్యాంగాన్ని రాసిచ్చాడు. నేటికి 66 సంవత్సరాలు గడుస్తున్న ఆయన చేసిన కృషి మరదని, ఓటు అనే హక్కు ని ఆయుధంగా కల్పించి ప్రతి ఒక్కరికి ఓటు అనేది ఉండాలని ఆనాడు ప్రభుత్వాలపై ఎన్నో ఇబ్బందులకు గురై అక్షరాన్ని ఆయుధంగా వాడుకొని కల్పించిన ఏకైక వ్యక్తి అంబేద్కర్ గారిని తెలియజేశారు ఈరోజు మనం సూటు బూటు వేసుకొని ఉన్నామంటే ఆయన పెట్టిన బిక్ష అని తెలియజేసి నేటి బాలలే రేపటి పౌరులని చెప్పి ప్రతి ఒక్కరూ చదువుకోవాలని చదువుతోనే ఏదైనా సాధ్యమని తెలియజేశారు..ఈ కార్యక్రమంలో ముచ్చు బ్రహ్మయ్య, కాలంగి దిబ్బయ్య, జంగాల వెంకటేశ్వర్లు, సుధాకర్, ప్రదీప్, తుమ్మా రాజు, సుధీర్,అంకమ్మరావు, నీలాంబరం తదితరులు పాల్గొన్నారు.

## సమసమాజ నిర్మాత డా" బీ.ఆర్ అంబేద్కర్: చందన నాగేశ్వర్



రాజమహేంద్రవరం రూరల్ : ప్రజా పాలన ప్రతినిధి:రాజమండ్రి రూరల్ నియోజకర్గం మొరంపూడి సెంటర్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతిని పురష్కరించుకుని మంగళవారం నాడు అంబేద్కర్ విగ్రహానికి రాజమండ్రి రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్ పూలమాలలు ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా రాజమండ్రి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ మాట్లాడుతూ అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం,అభివృద్ధి కోసం పాటు పడిన మహామనిషి అని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలనీ, యువత స్ఫూర్తితో మెలగాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు సరిత రాణి, చీర రాజు, బొప్పన సుబ్బారావు, వీర రాఘవరెడ్డి, ఆరే చిన్ని, సుందరపల్లి అనిల్, సరసపల్లి శంకర్, మల్లవరపు అన్వేష్, పేయ్యల రాజేష్, తోడేటి రాజు,మత్సేటి శివ, కే.వి సుబ్బారెడ్డి, అయ్యవర్ రెడ్డి, సఫారీ నాయుడు, భీదం రాజు, చిన్నం ఆనంద్, బర్రె కామేశ్వర, మాధబత్తుల రాజు, మండేలా బంగారాజు, దత్త సాయి, మీగడ గంగాధర్,వెళ్ళ వెంకటేశ్వరరావు, కుడుపూడి లక్ష్మణ, పగడం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు....

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే రాపాక వరప్రసాద్



మలికిపురం డిసెంబర్ 06 ప్రజాపాలన ప్రతినిధి.:భారతదేశంలో బడుగు బలహీన వర్గాల ఆనాటి దుస్థితిని గమనించి అంబేద్కర్ వారి అభ్యున్నతికి రాజ్యాంగంలో ఎన్నో హక్కులను కల్పించారని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మంగళవారం మలికిపురం మండలం మలికిపురం పూలే అంబేద్కర్ భవన్ వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. తన జీవితాన్ని పేదల కోసం త్యాగం చేసి వారి అభ్యున్నతికి అనుక్షణం పరితపించిన మహనీయులనీ, అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రాజ్యాంగాన్ని రచించిన మహోన్నతమైన వ్యక్తి అంబేద్కర్ అని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో రాజోలు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, స్థానిక వైసీపీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు జనసేన నేతల నివాళులు



నరసాపురం, డిసెంబర్ 6 (ప్రజాపాలన ప్రతినిధి) :స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ రాష్ట్ర పీఏసీ సభ్యులు, నియోజకవర్గ పార్టీ ఇంచార్జ్ బొమ్మిడి నాయకర్ పార్టీ నేతలతో కలిసి అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం పట్టణంలోని అంబేద్కర్ సెంటరుకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.అంబేద్కర్ రచించిన రాజ్యాంగం అమలయ్యే విధంగా ప్రజలందరూ సమాన హక్కులు పొందే విధంగా జనసేన పార్టీ నుండి స్ఫూర్తిని తీసుకోవాలని అందరూ దానికీ అనుగుణంగా పనిచేయాలని నాయకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు జక్కం బాబ్జీ, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవలనాని, బందెల రవీంద్ర, ఇంజేటి దానం, ఆకుల వెంకటస్వామి, తోట నాని, కొల్లాబత్తుల వెంకటేశ్వరరావు, పోలిశెట్టి సాంబ, దూసనపూడి సత్యనారాయణ, బెల్లంకొండ నాయుడు, పసుపులేటి అభి, గణేశ్న శ్రీరామ్, అడ్డాల బాబీ, కొల్లాబత్తుల సుందరబాబు, వాటాల రామారావు తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్.అంబేడ్కర్ కి నివాళులు అర్పించిన మంత్రివర్యులు



కొవ్వూరు: ప్రజాపాలన ప్రతినిధి: తూర్పు గోదావరి జిల్లా కొవ్వూరు మంత్రి వర్యుల క్యాంప్ కార్యాలయంలో మరియు మెరికవీధిలో గల ప్రపంచ మేధావి బాబా సాహెబ్ అంబేద్కర్ 66 వ వర్ధంతి సందర్భంగా చిత్ర పటానికి మరియు విగ్రహనికి పూలమాల వేసి నివాళులర్పించిన రాష్ట్ర హోంమంత్రి తానేటి వనిత,ఈకార్యక్రమంలో కొవ్వూరు నియోజకవర్గ నాయకులు,కార్యకర్తలు మరియూ అధికారులు పాల్గొన్నారు.

## థాంక్యూ జగన్ అంటున్న ఏపీ ఎస్ బిసిఎల్ ఉద్యోగులు




కంచికచర్ల డిసెంబర్ 6 ప్రజాపాలన ప్రతినిధి.మా క ష్టాన్ని గుర్తించి కొత్త పిఆర్సి ప్రకారం ఔట్సోర్సింగ్ ఉ ద్యోగులకు జీతాలు పెంచడం చాలా ఆనందంగా ఉం దని కంచికచర్ల సర్కిల్ ఆంధ్రప్రదేశ్ బేవరేజష్ కార్పో రేషన్ ఏపీ ఎస్ బి సి ఎల్ ఉద్యోగులు మంగళవారం మద్యం షాపులు వద్ద థాంక్యూ సీఎం సార్ అని ని దా నాలు చేస్తూ ఆనందం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా మద్యం దుకాణాల సిబ్బంది మాట్లాడుతూ మా కష్టా న్ని గుర్తించిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగనన్న నేడు మా జీతాలు పెంచడం చాలా ఆనందంగా ఉందని కొని యాడారు కొత్త పిఆర్సి ప్రకారం సూపర్వైజర్లకు 1400 0ల నుంచి 18000 వేలు కిందిస్థాయి సిబ్బందికి 130 00, నుంచి 16000 వేలకు పెంచడం జరిగిందన్నారు అలాగే ఉద్యోగుల కష్టాన్ని గుర్తించి త్వరితగతిన జీతాలు పెంచిన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి ఎప్పుడు రుణపడి ఉంటామన్నారు ఈ కార్యక్రమంలో కంచికచర్ల సర్కిల్ మద్యం దుకాణాల సిబ్బం ది పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహంకు పూలమాలలు వేసి నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, సంయుక్త కలెక్టర్



బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్.6.డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా బాపట్ల రైల్వే స్టేషన్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం కుపూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన బాపట్ల జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్, సంయుక్త కలెక్టర్ శ్రీనివాసులు ఇతర అధికారులు సిబ్బందులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళులు...



అన్నమయ్య జిల్లా :పీలేరు భారత స్వాతంత్ర్య సమరయోధుడు, భారత రాజ్యాంగ నిర్మాత, దళిత బలహీన వర్గాల వికాసానికి పాటుపడిన మహానేత,భారతరత్న డా. బి. ఆర్ అంబేద్కర్ గారి 66వ వర్ధంతి సందర్భంగా ఆ మహనీయుడికి ఘన నివాళులర్పించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సమాచార హక్కు చట్టం మాజీ కమీషనర్,ఫులే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సిడబ్ల్యూసి మెంబర్ డాక్టర్ ఇంతియాజ్ అహ్మద్, పార్స్ ఎపి స్టేట్ కో ఆర్డినేటర్ బలరాం,ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారతీయ సమాజంలో దళితుల హక్కుల కోసం, సామాజికంగా వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంతంగా శ్రమించిన సంఘసంస్కర్త, భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ గారు అంటూ, ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ, ఆయన ఆశయసాధన కు అంకితమవుతూ,తను నమ్ముకున్న సిద్ధాంతాలు,ఆశయాలు ఆచరణ లో పెడితే మానవుడే మహనీయుడు అవుతాడని ఆ మహనీయుని అడుగు జాడల్లో నడవాలని వక్తలు పిలుపునిచ్చారు. ఈ కాలం విద్యార్థినీ విద్యార్థులకు చదువు చాలా అవసరమని, కొంత మంది విద్యార్థులకు అంబేద్కర్ పేరు కూడా తెలియని వాళ్ళు ఉండడం బాధాకరమని వారన్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించి, నినాదాలు చేశారు. బహుజన బిల్డింగ్ వర్కర్స్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రాజు,పార్స్ రాజంపేట పార్లమెంటు యువజన విభాగం అధ్యక్షులు ఎన్టీఆర్ నఫీస్,పార్స్ పీలేరు నియోజకవర్గ అధ్యక్షులు, బిసి రెడ్డప్ప,పార్స్ పీలేరు నియోజకవర్గ విశ్రాంత ఉద్యోగుల విభాగం అధ్యక్షులు నరసింహులు,నాయకులు మహబూబ్ భాషా,చంద్రమౌళి ఆచారి,మస్తాన్,రమణయ్య,క్రిష్ణ,శ్రీధర్,హరి సుబ్రహ్మణ్యం,షఫీ,షణ్ముగం,అమర్నాథ్,రోజా రాణి,సుధాకర్,మహేష్,ఫరుక్,ఆనంద్,మదర్ సాహెబ్,మణి,చంద్రశేఖర్,ం ామయ్య,సిరాజ్,నజీర్,రహంతుల్లా,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# మచిలీపట్నంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి వేడుకలు

మచిలీపట్నం : డిసెంబర్ 06 : ప్రజాపాలన మంగళవారం కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొనకళ్ళ నారాయణరావు సారథ్యంలో మాజీ మంత్రివర్యులు మరియు రాష్ట్ర బీసీ ఫెడరేషన్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66 వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక లక్ష్మీ టాకీస్ సెంటర్లో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఈ జగన్ ప్రభుత్వం బడుగు బలహీన వర్గాలకు ఏ విధంగా అన్యాయాలు చేస్తున్నారో వారి అభివృద్ధిని ఎలా కాలరాస్తున్నారు అని వివరించే వినతి పత్రాన్ని అంబేద్కర్ విగ్రహానికి అందించారు. ఈ సందర్భంగా కొనకళ్ళ నారాయణరావు, కొల్లు రవీంద్ర మాట్లాడుతూ ఆనాటి కాలంలో అగ్రవర్ణాలే రాజ్యాలు ఏలుతున్న తరుణంలో అన్ని కులాలతోపాటు బడుగు, బలహీనవర్గాలు కూడా బలపడాలని వారి కూడా అందరితోపాటు అభివృద్ధి పదంలో నడవాలని భావించి భారత రాజ్యాంగంలో వారికంటూ ప్రత్యేక రిజర్వేషన్ కల్పించిన మహోన్నత



వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ . భారతదేశం అభివృద్ధి పథంలో నడవాలంటే విద్య వైజ్ఞానం ద్వారా మాత్రమే భావించి అగ్రవర్ణాలకే పరిమితమైన విద్యా విధానాన్ని కూడా బడుగు బలహీన వర్గాలకు అందచేసి వారి అభ్యున్నతికి పాడుబడిన వ్యక్తి అంబేద్కర్ . అటువంటి మహోన్నత వ్యక్తి ఆశయాలను ముందుకు తీసుకువెళ్లాలని ఉద్దేశంతో అన్న నందమూరి తారక రామారావు స్థానిక సంస్థల్లో బడుగు బలహీన వర్గాలకు 22 శాతం రిజర్వేషన్ కల్పించి వారి రాజకీయ భవిష్యత్తుకు పునాది వేశారు. అలాగే ఆ రిజర్వేషన్ను నారా చంద్రబాబు నాయుడు 44 శాతానికి పెంచి వారి అభ్యుదయానికి అభివృద్ధికి మరింత బాట వేశారు కానీ ఇప్పుడు ఈ జగన్మోహన్ రెడ్డి ఆ రిజర్వేషన్లను 10% కోత కోసి 16,800 నామినేట్ పదవుల్లో బీసీలకు బడుగు బలహీన వర్గాలకు అవకాశం కల్పించకుండా వారిని మరింత వెనకే నెట్టు వేసిన ఘనత ఈ జగన్మోహన్ రెడ్డిది. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీ పేద బడుగు బిసి ఇలా అభివృద్ధికి ప్రత్యేకమైన కార్పొరేషన్లు ఏర్పాటు చేశారు వారికి విదేశీ విధా విద్య కూడా సులువుగా చేసిన ఘనత తెలుగుదేశం పార్టీది. ఆనాడు ఎన్నికల ప్రచారంలో కల్లబొల్లి మాటలు మాట్లాడుతూ బీసీలకు అది చేస్తాను ఇది చేస్తాను చెప్పి దారి మళ్లించివారి నిధులను కూడా వారిని మరింత వెనక్కి నెట్టే వేశాడు అంతేకాకుండా బీసీలను విడగొట్టి కులాల మధ్య చిచ్చుపెట్టి కుల కలహాలను సృష్టించాలని చూస్తున్నాడు. ఈ సందర్భంగా జగన్మోహన్ రెడ్డిని ఒకటి డిమాండ్ చేస్తున్నాం ఈ వైఎస్ఆర్సిపి ప్రభుత్వం అసలు బీసీలకు ఏమి చేసిందని జయహో బీసీ సభను నిర్వహిస్తున్నారు మీరు. బిసిల అభివృద్ధికి మీరు ఎటువంటి చర్యలు తీసుకున్నారో చెప్పవలసినదిగా కృష్ణాజిల్లా తెలుగుదేశం పార్టీ తరఫునుంచి డిమాండ్ చేస్తున్నామని కొనకళ్ళ. నారాయణరావు , కొల్లు రవీంద్ర అన్నారు. ఈ కార్యక్రమంలోబత్తిన దాస్,ఇలియాస్ పాషా,కుంచే నాని,లంకె నారాయణ ప్రసాద్, మరకాని సమతా కీర్తి, దేవరపల్లి అనిత, కాసాని భాగ్య రావు, పివి ఫణి కుమార్,చిల్లి మంత ప్రవీణ్,శివకోటి రాజేంద్రప్రసాద్, నడకుదిటీ అర్జున, గుమ్మడి విద్యాసాగర్, లంకె శేషగిరిరావు, గోకుల శివ, కోమటి శ్రీనివాసరావు, అమ్మిరెడ్డి శివయ్య, చిన్నం శేఖర్, తలారి సోమశేఖర్, తలారి రాంబాబు, తిరుమణి నారాయణ, హసిం బేక్, త్రిపుర, లతీఫ్ పున్నిసా,కొక్కిలిగడ్డ రమేష్,కొల్లు హేమంత్, వీరమల్లు నాగరాజు మరియు పార్టీముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# డివిజన్ అభివృద్ధి మరియు పరిశుభ్రతే నా లక్ష్యం అంటున్న యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా బోర్డు ఉపాధ్యక్షులు మరియు విజయవాడ సెంట్రల్ శాసనసభ్యులు మల్లాది విష్ణు ఆదేశాలతో గుడ్ మార్నింగ్ మన 64 వ డివిజన్ కార్యక్రమంలో భాగంగా కండ్రిక కాలనీలోని కొన్ని వీధుల్లో శానిటరీ ఇన్స్పెక్టర్ తో కలిసి పర్యటించి పారిశుద్ధ్య పనులపై పలు సూచనలు తెలియజేయడం జరిగింది. అలాగే పాత కుందావారి కండ్రిక లో నాలుగు లక్షల రూపాయల తో వి ఎం సి మంచినీళ్ల నూతన పైపులైన్లు అమర్చేందుకు ఎమ్మెల్యే అనుమతి తో కార్పొరేటర్ యర్రగొర్ల తిరుపతమ్మ శ్రీరాములు భూమి పూజా కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. . సచివాలయ సెక్రెటరీల తో కలిసి నూతన సి సి రోడ్ల నిర్మాణ పనులను పరిశీలించడం జరిగింది. కండ్రిక కాలనీలో గల అంగన్వాడి స్కూల్ నందు నవజీవన్- బాల భవన్ కార్యక్రమంలో పాల్గొని చిన్న పిల్లలకు మరియు గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు మన జగనన్న ప్రభుత్వం అందిస్తున్న పోషక ఆహార పదార్థాల గురించి వివరించడంతో పాటు అంగన్వాడి టీచర్లు మరియు ఆయాల పనితీరు గురించి పేరెంట్స్ ను అడిగి తెలుసుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో సచివాలయ సెక్రటరీలు, మహిళా పోలీసులు, వాలంటీర్లు అంగన్వాడి టీచర్లు, ఆయాలు, నవజీవన్- బాల భవన్ కార్యకర్తలు, స్థానిక ప్రజలు మరియు కాంట్రాక్టర్ గుంజా శ్రీరాములు పాల్గొన్నారు

# అంబేద్కర్ ఆశయ సాధనకు యువత ముందుకు రావాలి: డాక్టర్ ఐ. బాబురావు

బాపట్ల జిల్లా ప్రజాపాలన డిసెంబర్. 6.చీరాల :ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ రూపకర్త బాబాసాహెబ్ డాక్టర్ బిఆర్. అంబేద్కర్ 66వ. వర్ధంతి కార్యక్రమం సెయింట్ మార్క్స్ లూథరన్ జూనియర్ కళాశాల నందు ఎఫ్ఏసి. ప్రిన్సిపల్ గారపాటి పుష్పరాజు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు, ప్రేమ నర్సింగ్ హోమ్ అధినేత అంబేద్కరిస్ట్ రోటరీ క్లబ్ ఆఫ్ చీరాల ప్రెసిడెంట్ డాక్టర్ ఐ. బాబూరావు హాజరయ్యారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఆయన ఆశయ సాధనకు నేటి యువత నడుంబిగించి ముందుకు రావలసిన ఆవశ్యకత ఉందని పిలుపునిచ్చారు. బడిబయట, గుడి వెలుపల, ఊరి చివర ఉన్న అంబేద్కర్ ఎటువంటి సౌకర్యాలు లేని రోజులలోనే పదుల సంఖ్యలో డిగ్రీలు పొంది పీహెచ్డీలు చేసి భారతదేశ దశ దిశను మార్చడని కొనియాడారు. నేటి యువతకు అన్ని సౌకర్యాలు ఉన్న కొన్ని సందర్భాలలో వెనుకబడటం కొంత బాధాకరమైన విషయమని అంబేద్కర్ను ఆదర్శంగా తీసుకొని యువత అభివృద్ధి సాధించాలని అన్నారు. కళాశాల ఎఫ్ఏసి



ప్రిన్సిపల్ పుష్పరాజు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత గానే కాక న్యాయవాదిగా, కార్మిక శాఖ మంత్రిగా, మహిళలకు హక్కులు సాధించి పెట్టిన మహనీయుడుగా భారతదేశ ప్రజలందరికీ కుల, మత, వర్గ, వర్ణ భేదాలు లేకుండా ఓటు హక్కు సాధించి పెట్టిన మహనీయుడు అని శ్లాఘించారు. ఈ కార్యక్రమంలోకళాశాల,అధ్యాపక,అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి వేడుకను కృష్ణాజిల్లా గుడివాడలో ఘనంగా నిర్వహించారు





గుడివాడ, ప్రజాపాలన ప్రతినిధి డిసెంబర్ 06 కృష్ణాజిల్లా ఆదిమఆంధ్ర సంఘం ఆధ్వర్యంలో రాజేంద్రనగర్ లోని అంబేద్కర్ భవన్ లో భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. గుడివాడ మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు, అర్బన్ బ్యాంక్ చైర్మన్ పిన్నమనేని బాబ్జి, బిజెపి పట్టణ అధ్యక్షుడు అంగడాల సతీష్,దళిత సంఘాల నాయకులు పొంగిలేటి జయరాజు, కంచర్ల సుధాకర్, తదితర ప్రముఖులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలతో ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆదిమఆంధ్ర సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజ్ దంపతుల ఆధ్వర్యంలో వృద్ధులకు నూతన వస్త్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వాసె మురళి, గోకవరపు సునీల్, దళిత సంఘాల ఐక్యవేదిక నాయకులు పాల్గొన్నారు.

# పార్స్ ఆధ్వర్యంలో అంబేద్కర్ వర్ధంతికి ఘన నివాళి



విజయవాడ ప్రజాపాలన ప్రతినిధి: భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 66.వ,వర్ధంతి సందర్భంగా మహోన్నత ఆశయంతో రాజ్యాంగాన్ని రూపకల్పన చేసిన డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారిని స్మరించుకుంటు తుమ్మలపల్లి కళాక్షేత్రం వద్ద డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి పూలమాలతో పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి స్టేట్ కోఆర్డినేటర్ నమ్మి అప్పారావు మరియు పార్స్ సభ్యులు ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా నమ్మి అప్పారావు మాట్లాడుతూ అంటరానితనాన్ని రూపుమాపి, అట్టడుగు వర్గాలను చైతన్యపరిచి, ప్రపంచ మేధావిగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాజ్యాంగ రచయితగా దేశ ప్రజలలో ప్రపంచ ప్రజలలో దేవుడిగా నీరాజనాలు అందుకుంటునారు కాని రాజ్యాంగ స్ఫూర్తిగా డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గారు జాతికి అందించిన ఫలాలు మాత్రం ఈనాటికీ కూడా సభ్య సమాజానికి అందని ద్రాక్ష లాంటి పరిస్థితి కనపడుతోంది అన్నారు. మరియు రాజ్యాంగాన్ని ఆమోదించి ఏడు దశాబ్దాలు గడిచినా కూడా ఈనాటికి చట్టసభల్లో సమన్యాయం గాని విద్య ఉద్యోగ రంగాల్లో సమానత్వం, కనీసం ప్రైవేటు ఉద్యోగ రంగాల్లో కూడా సమాన హక్కులు ఏ ప్రభుత్వాలు కల్పించలేని పరిస్థితి కనపడుతుంది అన్నారు. ఇకనైనా పాలకులు అన్నివర్గాల వారికి సమన్యాయం చేయాలని విద్య ఉద్యోగ రంగాల్లో చట్టసభల్లో సమన్యాయం చేయాలని చెప్పి పూలే అంబేద్కర్ రాజ్యాధికారి సమితి డిమాండ్ చేస్తోంది అన్నారు తదనంతరం విజయవాడ పార్స్ కార్యాలయం లో పూలే అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించడం జరిగింది ఈ కార్యక్రమంలో పలువురు పూలే అంబేద్కర్ రాజ్యాధికార సమితి సభ్యులు పార్స్ ఏపీ స్టేట్ ఈసీ మెంబర్ శ్రీమతి నమ్మి అజయ్ కుమారి ఏపీ స్టేట్ అడ్వైజర్ కమిటీ ఇన్చార్జ్ ఎం. ఏ. రజాక్ స్టేట్ అడ్వైజర్ మెంబర్ ఎం.ఎస్.రజాక్ స్టేట్ అడ్వైజర్ మెంబర్ డి.ధనవంత్రి స్టేట్ అడ్వైజర్ మెంబర్ జి. ఉమామహేశ్వరరావు స్టేట్ అడ్వైజర్ మెంబర్ పిక్కిలి గోపాల్ ఈసీ మెంబర్ సిహెచ్ సాంబశివరావు పార్స్ టీచర్స్ విభాగ విజయవాడ అధ్యక్షులు రేమల్లి రమేష్ పీతల అప్పాజీ మరియు పార్స్ స్టేట్ యువజన విభాగ అధ్యక్షుడు నమ్మి కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళి



నూజివీడు డిసెంబర్ 6 ప్రజా పాలన ప్రతినిధి: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 66వ వర్ధంతి సందర్భంగా దేశ ప్రజలకు సమాన హక్కులు కల్పిస్తూ భారత రాజ్యాంగాన్ని రాసి అందించినటువంటి ఆ మహనీయుని స్మరించుకుంటూ నూజివీడు పట్టణ ఎన్టీఆర్ కాంప్లెక్స్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కాపా శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నూజివీడు మండల ఎస్సీ నాయకులు మాజీ జడ్పిటిసి పౌలు రాజు, మాజీ తెలుగు యువత అధ్యక్షులు పామర్తి నాగేంద్ర, ఎస్సీ సెల్ మాజీ అధ్యక్షులు సందమాల సుందర్రావు, మల్లవల్లి ఫకీర్ ఎస్సీ నాయకులు కోమరపు దావీదు, మారుమూడి దిన దయాకర్, మండల ఎస్సీ నాయకులు ఇందుపల్లి తిరుపతిరావు ఇతర ఎస్సీ నాయకులు కార్యకర్తలు నివాళు లర్పించారు.




Printed,Published & Owned by: Sajja Dhananjaya Sarath, Printed & published at Unyted Publications, From H.no: #50-61,-3, Rajendra Nagar, Seethampet, Visakhapatnam-16 ANDHRAPRADESH, India.
Editor: Sajja Dhananjaya Sarath. RNI:APTEL/2008/25531,Permitted for posting under concession rates of postage, Postal Registration No. VJ/189/2017-19,Email.editor.prajapalana@gmail.com